www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
09-12-2024
సంపుటి : 01 | సంచిక : 217 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్







VEERABOMMA RAMESH
Congress Party Senior Leader
Cell: 9848134529

V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
09-12-2024

సంపుటి : 01 | సంచిక : 217 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD

## సిరియాలోని భారతీయులు సురక్షితమే!

సాయం చేసేందుకు అందుబాటులో రాయబార కార్యాలయం



5


## 'మహా కుంభమేళా'కు భారీ ఏర్పాట్లు

- యాత్రికుల కోసం రైల్వేశాఖ సన్నద్ధమవుతోంది
- ₹5,000 కోట్లు.. 13 వేల రైళ్లు..
- మంత్రి అశ్విని వైష్ణవ్



5





# అంబరాన్నంటిన విజయోత్సవ సంబురాలు

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంగీత కార్యక్రమం

- ఆకట్టుకున్న ట్యాంక్‌బండ్‌పై ఎయిర్ షో..
- వీక్షించిన సీఎం, మంత్రులు
- విమానాల విన్యాసాలు చూసేందుకు తరలివచ్చిన నగరవాసులు



**విశ్వంభర, హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రజాపాలన విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐమాక్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సంగీత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. విజయోత్సవాల వేళ ఆదివారం సాయంత్రం విద్యుత్ కాంతులతో ట్యాంక్‌బండ్

మిగతా5లో...

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

### ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా?

- సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి
- రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాల్లో ప్రభుత్వాన్నిగట్టిగా నిలదీయాలి
- మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలి
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:**

తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూర్ఖత్వమని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రశ్నించారు. రేపటి నుంచి

మిగతా5లో...

## సరిహద్దులు శత్రుదుర్భేద్యం

- త్వరలో యాంటీ డ్రోన్ విభాగం
- 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్'ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు అమలు చేయనున్నాం
- బీఎస్ఎఫ్ 60వ రైజింగ్ డే కార్యక్రమంలో అమిత్ షా



**రాజస్థాన్:** దేశ సరిహద్దుల్లో.. ముఖ్యంగా పాకిస్థాన్‌తో నియంత్రణ రేఖ వెంబడి ప్రాంతాల్లో డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతాబలగాలకు

మిగతా5లో...

## తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం

**మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చు: శ్రీధర్ బాబు**

**టీ ఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి**



**విశ్వంభర, హైదరాబాద్:**

టీఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. దీని ద్వారా తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన

మిగతా5లో...



## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి

- ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారింది
- రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశాం
- ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం
- దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయం: ఏక్‌నాథ్ షిండే

5

## రైతుల కోసం ధరణి కొత్త యాప్,చట్టం



- పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నాం
- లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం: పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు '' మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది'' అని అన్నారు.

మిగతా5లో...


మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి




## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 100 | ₹ 122 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 177 | ₹ 201 |



9

## 'ఢిల్లీ చలో'లో హైటెన్షన్

- పోలీసులకు, రైతులకు వాగ్వాదం
- అన్నదాతలపై టియర్ గ్యాస్ ప్రయోగం
- 16 మంది రైతులకు గాయాలు
- 300వ రోజుకు చేరిన నిరసనలు

## తెలంగాణ అస్థిత్వంపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దాడి

### రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టింది

- గ్రామాల్లో సర్పంచులు లేరు
- అంబేద్కర్ అభయహస్తంకు రూపాయి విడుదల చేయలేదు
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలందరికీ గొంతుకై.. శాసనసభ, మండలిలో నిలదీస్తాం: కేటీఆర్

**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖంగా.. అనాలోచితంగా.. బాధ్యతా రాహిత్యం, చరిత్ర, ఉద్యమంపై అవగాహన లేకుండా ఇవాళ తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చేస్తానంటూ తెలంగాణ అస్థిత్వంపై దాడి చేస్తుందని

మిగతా5లో...





### ఏడాది పాలన-ఎడతెగని

## వంచన

- బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల
- సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది
- సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

5

# సోనియమ్మ రాజకీయ ప్రస్థానం..
# ప్రపంచానికి ఆదర్శం



"
**ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం..ప్రపంచానికే ఆదర్శం.మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన కర్మయోగి. రెండు విడతలలో మొత్తం 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆమె సేవలు అందించారు. లౌకికవాదానికి కట్టుబడుతూ కులం, మతం, ప్రాంతం, భాష... ఇలా ఏ విషయంలోనూ వివక్ష చూపకుండా అన్ని వర్గాలను ఆదరించే నెహ్రూ–గాంధీ వారసత్వాన్ని ఆమె కొనసాగిస్తున్నారు.నేడు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం..**

**అధికారంకోసం రాజకీయాల్లోకి రాలేదు..**
అధికారం కోసం ఆమె రాజకీయాల్లోకి రాలేదు. ''దుఃఖాన్ని మర్చిపోలేం... అలాగని అధిగమించలేం. దానితో కలిసి బతకడం నేర్చుకోవాలి'' అని సంజయ్ గాంధీ మరణించినప్పుడు ఇందిరాగాంధీ చెప్పిన మాటలను సోనియాగాంధీ తన జీవితానికి అన్వయించుకున్నారు. దురదృష్టవశాత్తు 1984 అక్టోబర్ 31న ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ హత్యతో సోనియాగాంధీ అంతులేని దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యాక సోనియా ఎక్కువగా ఆయన్నే అంటిపెట్టుకుని ఉండేవారు. ఆయన కోసం పిల్లలతో గడిపే సమయాన్ని కూడా ఆమె త్యాగం చేశారు. రాజీవ్‌గాంధీ బయటికెళ్లాక ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చేవరకు తాను, పిల్లలు భయంతో ఉండేవాళ్లం అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. రాజీవ్ గాంధీ గురించి ఆమె భయపడినట్టే తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయన ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో హత్యకు గురయ్యారు. ఏడేళ్ల వ్యవధిలో దేశం కోసం ఇద్దరు కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న సోనియాగాంధీ తీవ్ర నిరాశా నిస్పృహల్లోకి జారిపోయారు. రాజీవ్ మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షపదవి చేపట్టి, ప్రధానమంత్రి కావాలని యావత్ దేశం కోరినా సోనియాగాంధీ తిరస్కరించి, రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

**సీనియర్ నాయకుల ఒత్తిడితో రాజకీయాల్లోకి..**
రాజకీయ కుటుంబంలో ఉన్నా ఒక సాధారణ గృహిణిగానే పరిమితమైన ఆమెను విషాదకరమైన పరిస్థితులు రాజకీయాల్లోకి నడిపించాయి. రాజకీయాల్లోకి రావాల్సి వస్తుందని సోనియా ఏనాడు ఊహించలేదు.దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగిపోవడంతో లౌకికవాదంతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా బలహీనపడడంతో, పార్టీలోని సీనియర్ నాయకుల ఒత్తిడితో సోనియాగాంధీ 1997లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం 1998లో పార్టీ అధ్యక్ష పదవి చేపట్టారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ 114 స్థానాలు గెలవడంతో సోనియాగాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ప్రజల గొంతుకయ్యారు.'షైనింగ్ ఇండియా' అంటూ గారడీ మాటలతో గడిపిన వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ప్రతిపక్ష నేతగా సోనియాగాంధీ అలుపెరగని పోరాటం చేశారు.

**ప్రధానమంత్రిని పదవిని వదులుకున్న సోనియా..**
వామపక్ష పార్టీల మద్దతుతో 2004లో సోనియాగాంధీకి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చింది. కానీ ఓటమి చెందిన బీజేపీ ఆమెపై కక్షగట్టి అనేక రకాలుగా అడ్డుపడింది. విదేశీ మహిళ ప్రధానమంత్రి అయితే తాను గుండు గీయించుకుని తెల్లచీర కట్టుకుంటానని బీజేపీ నాయకురాలు సుష్మా స్వరాజ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తనకు పదవి కంటే దేశం సుభిక్షంగా ఉంటే చాలు అని తలచిన సోనియాగాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారు. వార్డు మెంబర్ పదవిని త్యాగం చేయడానికి కూడా సిద్ధపడని నేటి రోజుల్లో ప్రధాని పదవిని త్యాగం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను కూడా సానుకూలంగానే తీసుకున్నారు. 'వారు నన్ను విదేశీయురాలిగా చూస్తున్నారని నేనెప్పుడూ అలా భావించలేదని, ఒక భారతీయురాలిగా దేశాభివృద్ధి కోసం కృషి చేస్తాను..' అని ఎంతో సహనంతో పరిణతితో కూడిన సమాధానం ఇచ్చారు.

**అనేక ప్రజా ప్రయోజన చట్టాలు తీసుకురావడంలో కృషి..**
దేశాభివృద్ధి కోసం అనుభవజ్ఞుడైన, నిజాయతీపరుడైన ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు కృషి చేయడంతోపాటు ఆయనకు 10 సంవత్సరాలపాటు సంపూర్ణ మద్దతు అందజేశారు.దేశ సమస్యలను పరిష్కరించేందుకు సోనియాగాంధీ నేతృత్వంలో ఏర్పాటైన నిపుణుల కమిటీ 'నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్' అనేక సంస్కరణలపై అధ్యయనం చేసి, ఎన్.ఏ.సీ ద్వారా ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు, యూపీఏ ప్రభుత్వానికి అనేక సిఫార్సులు చేశారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, విద్యాహక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ వంటి ప్రపంచంలోనే సంచలనమైన పథకాలను యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టడంలో సోనియాగాంధీ కృషి వెలకట్టలేనిది.సోనియాగాంధీ దేశం కోసం పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుంటుంటే ఓర్వలేని బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తే ఆమె ఎన్.ఏ.సీ చైర్మన్ పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేసి, పదవులు తనకు తృణప్రాయమని మరోసారి నిరూపించారు.

**చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యం..**
సోనియాగాంధీ యూపీఏ చైర్మన్‌గా ఉన్నప్పుడే చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారు. ఆమె కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నప్పుడే దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్, తొలి దళిత మహిళా లోక్‌సభ స్పీకర్‌గా మీరా కుమార్ ఎంపిక మహిళలకు ఆమె ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనం. పదవిపై ఎలాంటి ఆశల్లేని సోనియాగాంధీ 2009 ఎన్నికల సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగే మళ్లీ ప్రధానమంత్రిగా ఉంటారని ప్రకటించి రెండోసారి యూపీఏ అధికారం రావడానికి కృషి చేశారు.

**తెలంగాణ కల నెరవేర్చిన తల్లి..**
తెలంగాణ రాష్ట్రంపై సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైంది. ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటింపజేశారు. అలా తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియా గాంధీ ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. సోనియాగాంధీ జీవితంలో ఎన్నో విషాదాలు, ఎన్నో అపజయాలు, ఎన్నో విజయాలున్నాయి. అంతకుమించి దేశం కోసం, ప్రజల కోసం ఆమె ఎన్నో త్యాగాలు చేసింది. ఆమె జీవితం త్యాగాలకు చిరునామా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

### 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో విశేష కృషి..
2004 ఎన్నికల సందర్భంగా 'కాంగ్రెస్ కీ హాత్.. గరీబోంకీ సాత్' (కాంగ్రెస్ హస్తం.. పేదల నేస్తం) అనే నినాదం ఇచ్చి దేశ ప్రజల మనస్సులను చూరగొనడమే కాకుండా 2004లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టడానికి ఆమె ఎంతో కృషిచేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించడానికి, లౌకికవాదాన్ని కాపాడడానికి ఆమె ప్రతిపక్ష పార్టీలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి యూపీఏ కూటమిని ఏర్పాటు చేశారు.సోనియాగాంధీ 2003లో దేశవ్యాప్తంగా పర్యటించి దాదాపు 150 ర్యాలీల్లో పాల్గొన్నారు. దీంతో బెంబేలెత్తిన బీజేపీ ఆమెపై వ్యక్తిగత దూషణలు చేయడంతో 'ఇది నా మెట్టినిల్లు. మట్టిలో కలిసిపోయే వరకు నేను భారతీయురాలినే. ఈ దేశం నా ప్రాణం కంటే ఎక్కువ' అని వారి కుట్రలకు సమాధానం ఇచ్చారు.



-మొగుళ్ల రాజిరెడ్డి
టీపీసీసీ అధికార ప్రతినిధి ,
ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

# సంక్షేమం, అభివృద్ధి అజెండాగా వడివడిగా ప్రభుత్వం అడుగులు..

## సీఎం రేవంత్ రెడ్డి మార్క్ పాలనకు ఏడాది పూర్తి..



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. పీసీసీ చీఫ్‌గా అసెంబ్లీ ఎన్నికల్లో అంతా తానై నడిపిన రేవంత్ రెడ్డి తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం అయ్యింది. తెలంగాణలో ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి తెలంగాణ సమాజంలో తిరుగులేదనుకున్న కేసీఆర్‌ను గద్దెదించి ప్రతిపక్షానికి పరిమితం చేసిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారు.

**సంక్షేమం.. అభివృద్ధి అజెండాగా అడుగులు..**
సంక్షేమం.. అభివృద్ధి అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సర్కార్.. పెట్టుబడులపైనా ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దావోస్, అమెరికా, సౌత్ కొరియాలో పర్యటించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలతలు వివరించి దిగ్గజ కంపెనీల నుంచి భారీగా పెట్టుబడులు సాధించారు. దావోస్ పర్యటనలో 40 వేల 232 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చారు. ఇక అమెరికా, దక్షిణకొరియా పర్యటనలో దాదాపు 31 వేల 502 కోట్ల పెట్టుబడులు సాధించారు.

**హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ..**
తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచం ముందు తెలంగాణ బ్రాండ్‌ను పెంచుకోవచ్చని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా భారీ అభివృద్ధి ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. విజన్ 2050 మాస్టర్ ప్లాన్‌తో హైదరాబాద్‌ను మరింత విస్తరించే దిశగా ముందుకెళ్తోంది. ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంకల్పించింది. రంగారెడ్డి జిల్లా బేగరకంచెలో ఫ్యూచర్ సిటీకి పునాది రాయి వేశారు. న్యూయార్క్‌కు దీటుగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని భావిస్తోంది ప్రభుత్వం. దేశంలోనే జీరో కార్బన్ సిటీగా నిర్మాణం కానుంది. ఈ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, ఏఐ హబ్, స్పోర్ట్స్ హబ్, మెడికల్ హబ్, ఐటీ, ఫార్మా హబ్‌కు కేంద్రంగా ఉండనుంది.

**మూసీ ప్రక్షాళన రేవంత్ సాహసోపేత నిర్ణయం..**
హైదరాబాద్ నడిబొడ్డున ప్రవహిస్తున్నమూసీ ప్రక్షాళనకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రాజకీయంగా, ఆర్థికంగా సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరాలు చెబుతున్నప్పటికీ మూసీ పునరుజ్జీవం లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. మూసీకి పూర్వ వైభవం తెచ్చి సియోల్‌లో హన్, లండన్‌లో థేమ్స్ నదిలా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మూసీ డెవలప్ మెంట్ కారిడార్‌గా మార్చి ఈ ప్రాంతాన్ని పర్యాటక, బిజినెస్, హోటల్స్, మాల్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్‌తో టూరిజమ్ అడ్డాగా మార్చాలని డిసైడ్ అయ్యింది ప్రభుత్వం. అంతేకాదు... మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తీసుకువచ్చి మూసీలో పారేలా డిజైన్ చేసింది.

**హైడ్రాతో చెరువుల కబ్జాకు చెక్..**
లేక్ సిటీగా గణమైన చరిత్ర ఉన్న హైదరాబాద్‌లో ఇప్పుడు చెరువులు కనపడని పరిస్థితి. దీనికి బ్రేకులు వేసేందుకు హైడ్రాను ఏర్పాటు చేసి ఇప్పటివరకు సర్కార్ వెయ్యికిపైగా చెరువులను కబ్జానుంచి విడిపించింది. మరోవైపు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 360 కిలోమీటర్ల పొడుగునా ట్రిపుల్ ఆర్మ నిర్మాణం చేయనుంది. మొదటి ఫేజ్‌లో సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు నిర్మించనున్నారు. ఇక భాగ్యనగరాన్ని ట్రాఫిక్ కష్టాలకు దూరం చేసేందుకు... ఎలివేటెడ్ కారిడార్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. దీనికోసం 6 వేల కోట్లను ఖర్చు చేయనుంది. అంతేకాదు మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నాగోల్ నుంచి శంషాబాద్, రాయదుర్గ్ టు కోకాపేట్, ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట, మియాపూర్ టు పటాన్ చెరు, ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు రెండో దశలో మెట్రో రానుంది.

**నియామకాలపై ప్రత్యేక దృష్టి**
తెలంగాణ ఉద్యమానికి మూలమైన నీళ్లు, నిధులు, నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలో ఈ అంశాలకు ప్రాధాన్యత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి నోటిఫికేషన్లు వేశారు. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తొలి ఏడాదిలో ఏకంగా 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉద్యోగ నియమాక పత్రాలు అందించారు. తెలంగాణ ఏర్పాటుకు అత్యంత మూలమైన ఆత్మగౌరవం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా పేటెంట్‌ను సొంతం చేసుకునేందుకు ఒక అవకాశంగా మలుచుకున్నారు. అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించారు. TSను టీజీగా మార్చారు. ఉద్యమ ఆంకాంక్షలను నిజం చేస్తూ వెళ్తున్నారు. కొత్తగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈనెల 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయనున్నారు.

**తనదైన మార్క్ పాలన..**
పరిపాలనలో తనదైన మార్క్ చూపిస్తూ.. పాలిటిక్స్‌లో అందరి అంచనాలకు మించి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ చక్రం తిప్పుతున్నారు. సొంతపార్టీలో కాంగ్రెస్‌లో సీనియర్లుగా ఉన్న సహచర మంత్రులుతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా గ్యాప్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్‌లో మూడు నెలల కంటే ఎక్కువ కాలం సీఎం ఉండరనే ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ జేజేలు కొట్టించుకున్నారు. ఏడాది పాలనలో ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవడంలో తనదైన మార్క్ పాలిటిక్స్‌ను నడుపుతున్నారు. మొత్తానికి... పదిహేను ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి కుర్చీ వరకు ఎదిగిన సీఎం రేవంత్ రెడ్డి.. సంక్షేమం, అభివృద్ధి, తెలంగాణ ఆత్మగౌరవం ఫార్ములాతో ముందుకెళ్తున్నారు.



- వీరబొమ్మ రమేష్
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### ఆరు గ్యారంటీలు ఒక్కటొక్కటిగా అమలు..
రేవంత్ సర్కార్ ఏడాది పాలఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కోక్కటిగా అమలు చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీలకు శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహలక్ష్మి పథకంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆర్థికంగా ఎన్నికష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకెళ్తున్నారు. గృహజ్యోతితో 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఉచిత బస్సు ప్రయాణంతో సగటున రోజుకు 30 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. ఈ పథకం ద్వారా మహిళా ప్రయాణికులకు 1500 కోట్ల లబ్ధి జరిగింది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. అరకోటి కుటుంబాలకు లబ్ధి చేకూరింది. పంద్రాగస్టు రోజున రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి నాలుగు విడతలుగా పూర్తి చేసింది. రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి దేశంలోనే రికార్డు సృష్టించింది. గత ప్రభుత్వంలో ఇవ్వాల్సిన రైతు భరోసా 7 వేల 625 కోట్లు చెల్లించింది. మరోవైపు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 13 కోట్ల ప్రీమియంతో రేవంత్ సర్కార్ పంట బీమా చెల్లించింది. రైతు సంక్షేమంకోసం ఏడాదిలో 57వేల కోట్లు ఖర్చు చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతు కమీషన్‌ను ఏర్పాటు చేసింది రేవంత్ సర్కార్.మరోవైపు ప్రతీ నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున ఏడాదిలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది రేవంత్ ప్రభుత్వం.

# ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

**విశ్వంభర, అమరావతి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్యకళాశాల స్నాతకోత్సవానికి ఆమె రానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్‌లో సంబంధిత వైద్యాధికారులతో పాటు నగరపాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.రాష్ట్రపతి మంగళగిరికి చేరుకుని ఎయిమ్స్‌లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీలను ముందుగానే ఏర్పాటే చేసి వాటి పనితీరును సరి చూసుకోవాలని ఆదేశించారు. వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.

## తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం

(మొదటి పేజీ తరువాయి)
మాట్లాడారు. మీసేవ మొబైల్ యాప్‌ను శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.

## రైతుల కోసం ధరణి కొత్త యాప్, కొత్త చట్టం

(మొదటి పేజీ తరువాయి)
గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని.. చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.

# అంబరాన్నంటిన విజయోత్సవ సంబురాలు

(మొదటి పేజీ తరువాయి)
ప్రాంతం కొత్త శోభను సంతరించుకుంది. వారాంతం కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు కుటుంబ సభ్యులతో సహా చేరుకున్నారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయం, ఎన్టీఆర్‌గార్డెన్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద మూడు వేదికలను ఏర్పాటు చేశారు. ఆయా వేదికలపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. జానపద పాటలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది.

**ఆకట్టుకున్న ట్యాంక్‌బండ్‌పై ఎయిర్ షో..**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. 15 సూర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీఎంతో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎయిర్ షోను వీక్షించారు.

# సిరియాలోని భారతీయులు సురక్షితమే!

**సిరియా:** సిరియాలో దశాబ్దన్నర కాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధానికి ముగింపు పడింది. రాజధాని డమాస్కస్‌ను తిరుగుబాటుదారులు ఆక్రమించుకోవడంతో బషర్ అల్-అసద్ పాలనకు తెరపడినట్లయ్యింది. సిరియాలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ.. అక్కడున్న భారతీయులు సురక్షితమేనని తెలిసింది. ముఖ్యంగా డమాస్కస్‌లో ఉన్న మన రాయబార కార్యాలయం తెరచే ఉన్నట్లు సమాచారం. మన పౌరులకు అన్ని వేళలా సాయం చేసేందుకు రాయబార కార్యాలయం అందుబాటులో ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## ‘ఏడాది పాలన-ఎడతెగని వంచన’

**విశ్వంభర, హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలనపై ‘ఏడాది పాలన-ఎడతెగని వంచన’ పేరిట బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. ‘‘ముగ్గురు మంత్రులున్నా.. ఖమ్మంలో వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే రాళ్ల దాడి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైంది. అశాంతి, అలజడితో రాష్ట్రం అట్టుడుకుతోంది. కాంగ్రెస్ హయాంలో 9 చోట్ల మతకలహాలు జరిగాయి. హైడ్రా పేరిట కూల్చివేతలు ప్రారంభించి అరాచకం సృష్టించారు. మద్యం విక్రయాలు పెంచాలని మెమోలు ఇచ్చారు. గాంధీభవన్‌లో ఇచ్చే సూచనల ఆధారంగా చట్టాలు చేస్తున్నారు’’ అని హరీశ్‌రావు ఆరోపించారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

(మొదటి పేజీ తరువాయి)
అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ‘‘ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు రావాలి. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతు బంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది’’ అని కేసీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో కాదు..

# గాంధీభవన్‌లో పెట్టుకోండి

○ సీఎం రేవంత్‌పై జగదీశ్ రెడ్డి ధ్వజం



**విశ్వంభర, నల్లగొండ:** నిత్యం కేసీఆర్ నామస్మరణ చేస్తున్నదే సీఎం రేవంత్ రెడ్డి అని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రజల మనసుల్లో ఉన్నారని తెలిపారు. నరసింహస్వామిలాగా ఎప్పుడూ కేసీఆర్ బయటకు వస్తారో అని రేవంత్ రెడ్డి భయపడుతున్నారని పేర్కొన్నారు. నల్గొండలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చడంపైనా విమర్శలు గుప్పించారు. అది తెలంగాణ తల్లి విగ్రహం కాదని.. కాంగ్రెస్ మాత విగ్రహమని అన్నారు. కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్‌లో పెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకోవాలని సూచించారు.దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వెనుకబడిందని జగదీశ్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జిల్లాను సస్యశ్యామలం చేసినందుకు గర్వపడుతున్నానని అన్నారు. 2014లో ఉన్న 7వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 24వేల మెగావాట్లకు పెంచిన ఘనత కేసీఆర్‌దే అని కొనియాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను అడ్డుకుంటామని ఆనాడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రగల్భాలు పలికారని గుర్తుచేశారు. నిన్న జరిగిన ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఎక్కడ అడ్డుకుంటాడో అని భయపడ్డానని తెలిపారు. పవర్ ప్లాంట్‌ను అడ్డుకోనందుకు కోమటిరెడ్డికి ధన్యవాదాలు అని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీ, బ్రాహ్మణవెల్లంల లకు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేసినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. .కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలకు ఏం లాభం జరగలేదని.. మంత్రుల జేబులు మాత్రం నిండాయని జగదీశ్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో 5 లక్షలకు పైగా బోరుబావులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన ఉచిత కరెంటుతో అధికంగా లాభపడ్డది నల్లగొండ జిల్లానే అని చెప్పారు. అదే కాంగ్రెస్ ఏడాది కాలంలో రైతుబంధు, బీమా, రుణమాఫీలో నల్గొండ తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఎగ్గొట్టింది 30 వేల కోట్లు అయితే.. ఇచ్చింది కేవలం 12 వేల కోట్లు మాత్రమే అని తెలిపారు. ఎక్కడా పూర్తిగా రుణమాఫీ జరగలేదని అన్నారు. దీన్ని లెక్కలతో సహా బయటపెడతానని స్పష్టం చేశారు. నల్గొండలో సీఎం పర్యటనలో మూడు బూతులు ఆరు ఏతులు తప్పా ఇంకోటి లేదని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. తమ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గతేడాది ట్రయల్ రన్ చేసిన దాన్నే.. సీఎం రేవంత్ రెడ్డి నిన్న మళ్లీ ట్రయల్ రన్ చేశారని తెలిపారు.కేసీఆర్ హయాంలో చేపట్టి పూర్తికావచ్చిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మెడికల్ కాలేజీ, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. తాము శంకుస్థాపన చేసిన పథకాలనే కాంగ్రెస్ నాయకులు ఓపెన్ చేస్తున్నారని జగదీశ్ రెడ్డి తెలిపారు. కొత్తగా ఒక్క పని చేసే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదని అన్నారు. దమ్ముంటే శంకుస్థాపనలు చేసి.. పనులు పూర్తి చేయాలని సవాలు విసిరారు. దీనిపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వేటాడుతానని అన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ నాయకుల జేబులు మాత్రమే నిండాయని విమర్శించారు.

# సరిహద్దులు శత్రుదుర్భేద్యం..

(మొదటి పేజీ తరువాయి)
సవాల్ విసురుతున్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు త్వరలో సమగ్ర యాంటీ-డ్రోన్ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాజస్థాన్‌లో బీఎస్ఎఫ్ 60వ రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. బలగాలను ఉద్దేశించి ప్రసంగించారు. లేజర్‌తో కూడిన యాంటీ-డ్రోన్ గన్-మౌంటెడ్ మెకానిజం ప్రాథమిక ఫలితాలు సానుకూలంగా ఉన్నాయని తెలిపారు. దీనిద్వారా పంజాబ్‌లో భారత్- పాక్ సరిహద్దులో ప్రత్యర్థి డ్రోన్ల గుర్తింపు, కూల్చివేతల కేసులు 3 శాతం నుండి 55 శాతానికి పెరిగాయని వెల్లడించారు. ‘‘రానున్న రోజుల్లో డ్రోన్ల ముప్పు మరింత పెరగనుంది. ఈ సమస్య పరిష్కారానికి డీఆర్డీవో, ఇతర రక్షణ, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. త్వరలో సమగ్ర ‘యాంటీ డ్రోన్ యూనిట్’ను ఏర్పాటు చేయనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో దేశ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు కొనసాగుతున్న ‘సమగ్ర సమీకృత సరిహద్దు నిర్వహణ వ్యవస్థ’ (సీఐబీఎంఎస్) పురోగతిలో ఉంది. ఉత్తరాది సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ఉద్దేశించిన ‘వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్’ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు అమలు చేయనున్నాం. దాదాపు 3,000 గ్రామాల్లో దీన్ని ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నాం. సరిహద్దుల్లో ఇప్పటికే 1,812 కి.మీ రోడ్ల నిర్మాణంతోపాటు 573 కొత్త బార్డర్ పోస్టులను సృష్టించాం’’ అని అమిత్ షా తెలిపారు. అధికారిక వివరాల ప్రకారం.. పాకిస్థాన్‌తో భారత్ సరిహద్దులో 2023లో సుమారు 110 డ్రోన్ల కూల్చివేత/ స్వాధీనం ఘటనలు నమోదు కాగా.. ఈ ఏడాదిలో ఈ సంఖ్య 260 దాటింది. చాలావరకు డ్రోన్లు ఆయుధాలు, మాదకద్రవ్యాలను మోసుకెళ్తున్నట్లు బలగాలు గుర్తించాయి. పంజాబ్, రాజస్థాన్, జమ్మూలో ఈ ఘటనలు వెలుగుచూశాయి. ఇదిలా ఉండగా.. దాదాపు 2.65 లక్షల మంది సిబ్బందితో కూడిన సరిహద్దు భద్రతాదళం 1965 డిసెంబర్ 1న ఏర్పాటైంది. ప్రధానంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో 6,386 కి.మీల పొడవైన సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ సిబ్బంది పహారా కాస్తుంటారు.

# ‘మహా కుంభమేళా’కు భారీ ఏర్పాట్లు



**ఢిల్లీ:** మహా కుంభమేళాకు అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు తరలివచ్చే యాత్రికుల కోసం రైల్వేశాఖ సన్నద్ధమవుతోంది. 3000 ప్రత్యేక రైళ్లు సహా మొత్తంగా 13 వేల రైళ్లను నడపనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మేళాకు దాదాపు 1.5 కోట్ల నుంచి 2 కోట్ల మంది రైళ్ల ద్వారా చేరుకునే అవకాశం ఉందని అంచనా. మహా కుంభమేళా కోసం రైల్వేశాఖ సన్నాహాలను సమీక్షించేందుకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదివారం వారణాసి నుంచి రైలు మార్గంలో ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. మార్గమధ్యంలో గంగా నదిపై నిర్మించిన కొత్త వంతెనను పరిశీలించారు. ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో దీన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత ఇక్కడ గంగానదిపై నూతన వంతెన నిర్మించినట్లు తెలిపారు. మేళా సన్నాహాల కోసం భారతీయ రైల్వే గత రెండేళ్లలో రూ.5,000 కోట్లకుపైగా ఖర్చు చేసిందని తెలిపారు. ఆయా పనుల వివరాలను మీడియాతో పంచుకున్నారు.

- ప్రయాగ్‌రాజ్- వారణాసి మార్గంలో, ఫాఫామావూ- జంఘయీ సెక్షన్‌లో రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు
- ఝూన్సీ, ఫాఫామావూ, ప్రయాగ్‌రాజ్, సుబేదార్‌గంజ్, నైనీ, ఛీవకీ స్టేషన్‌లలో రెండో ప్రవేశ ద్వారం నిర్మాణం
- ప్రతి స్టేషన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. ప్రయాగ్‌రాజ్ స్టేషన్‌లోని మాస్టర్ కంట్రోల్ రూమ్‌కు వాటి అనుసంధానం. మహా కుంభ్‌నగర్ నుంచి సీసీ కెమెరాల ఫుటేజీ, పోలీసు సమాచారం అందేలా ఏర్పాట్లు
- ప్రయాగ్‌రాజ్‌లోని వివిధ స్టేషన్‌లలో 48 ప్లాట్‌ఫామ్‌లు, 23కుపైగా హోల్డింగ్ ఏరియా (ప్రయాణికులు వేచిఉండే ప్రదేశాలు)లు నిర్మాణం పూర్తి
- ఆయా స్టేషన్‌లలో 21 ఫుట్ ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం, 554 టికెటింగ్ కియోస్క్‌ల ఏర్పాటు
- యాత్రికులు సరైన ప్లాట్‌ఫాంలకు చేరుకునేలా హోల్డింగ్ ఏరియాలు, టికెట్లకు కలర్ కోడింగ్
- ప్రయాగ్‌రాజ్‌లో మొదటిసారి మొబైల్ యూటీఎస్ (అన్‌రిజర్వ్‌డ్ టికెట్ సిస్టమ్) సేవల వినియోగం

# కంచి కామకోటి పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్

**విశ్వంభర, తిరుమల :** కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామిజీని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు ఆదివారం సాయంత్రం తిరుమలలోని కంచి మఠంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామిజీ చైర్మన్ ను ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా టీటీడీ నూతన ధర్మకర్తల మండలి ఇటీవల తీసుకున్న నిర్ణయాలను పీఠాధిపతి అభినందించారు. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా , భక్తులకు మేలు చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం ప్రశంసనీయమని తెలిపారు. తిరుమలను మరింత సుందర దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని, వేదవిద్య వ్యాప్తికి కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు.

**లడ్డూ కౌంటర్ లో టీటీడీ అదనపు ఈవో ఆకస్మిక తనిఖీలు**

తిరుమలలోని లడ్డూ కౌంటర్‌లో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా టోకెన్ల స్కానింగ్, లడ్డూల జారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూల రుచి, నాణ్యత పెరగడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్‌వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ అస్థిత్వంపైనే కాంగ్రెస్ ప్రభుత్వ దాడి

(మొదటి పేజీ తరువాయి)
కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు ఈ విషయంలో విపరీతమైన ఆవేదన ఉందని.. వారి ఆవేదన బీఆర్ఎస్ పార్టీ గొంతుకై నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పనిని కూడా శాసనసభ, మండలిలో నిలదీస్తామన్నారు. తెలంగాణ ప్రజల తరఫున సూటిగా ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షోభంలో నెట్టిందని.. మరో వైపు గ్రామ పంచాయతీల్లో సంక్షోభ పరిస్థితులు తీసుకువచ్చిందని ఆరోపించారు. గ్రామాల్లో కనీసం పిచికారీ చేసేందుకు పైసలు ఇచ్చేవారు లేరని.. ఇవాళ సర్పంచులు కూడా లేరన్నారు. తాజామాజీ సర్పంచులకు బిల్లులు ఇచ్చే దిక్కులేదన్నారు.ఉన్న సెక్రెటరీలకు సైతం డబ్బులు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు. పల్లె ప్రగతి పేరుతో చక్కగా కార్యక్రమాలు నడిచి.. దేశంలోనే అత్యుత్తమ గ్రామాలు ఎక్కడున్నాయంటే.. తెలంగాణలోనే ఉన్నాయనే విధంగా పంచాయతీరాజ్ శాఖను బీఆర్ఎస్ నడిపించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆలోచన విధానాన్ని కాంగ్రెస్‌ను నాశనం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ విషయంలో ప్రజల తరఫున, తాజా మాజీ సర్పంచుల తరఫున వారి ఆవేదనను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. దళితబంధు కార్యక్రమం అమలు చేస్తే.. తాము రూ.12లక్షలు ఇస్తామని చెప్పారని.. అంబేద్కర్ అభయహస్తం పేరుతో ఇస్తామని చెప్పి సంవత్సరం దాటిందని.. ఇప్పటి వరకు రూపాయి విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, రైతుబంధులో రెండోవిడత డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ విషయంలో రాష్ట్రంలోని దళితుల తరఫున బీఆర్ఎస్ కాంగ్రెస్ సర్కారును నిలదీస్తుందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సమస్యలున్నాయని..అడ్డగోలు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 420 హామీలు మేనిఫెస్టోలో పెట్టి.. రకరకాల డిక్లరేషన్ల పేరిట.. బీసీ రిజర్వేషన్ల పేరుతో గద్దెనెక్కిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని, రూ.లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని, సబ్ ప్లాన్ పెడతామని అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ప్రతి అంశం, డిక్లరేషన్, 420 హామీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై గొంతు విప్పుతామన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ గొంతుకై.. శాసనసభ, మండలిలో మీ ఆవేదన, మీ ఆర్తిని అక్కడ వినిపిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి

మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు.గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార్ఖండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.



విశ్వంభర V3 NEWS

కనీస మద్దతు ధర చట్టం కోసం పోరాడుతున్న రైతులపై

# బీజేపీ ప్రభుత్వం దమనకాండను ఆపాలి

○ ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల భిక్షపతి, గౌని ఐలయ్య

విశ్వంభర, మహబూబాబాద్: కంపెనీల కోసం తమభూములు గుంజుకోవటాన్ని నిరసిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని పోరాడుతున్న రైతులపై బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని, అక్రమ కేసులు బనాయించి వందలాది మంది రైతులను జైళ్లలో నిర్బంధిస్తున్నారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య ఆరోపించారు.ఈరోజు మహబూబాబాద్ లో జరిగిన అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర చట్టం కోసం 2020 నవంబర్ నుండి 13 నెలలపాటు ఢిల్లీ కేంద్రంగా లక్షలాది మంది రైతుల భాగస్వామ్యంతో జరిగిన రైతాంగ వుద్యమానికి దిగివచ్చిన మోడీ ప్రభుత్వం మద్దతు ధర చట్టం చేస్తామని రాత పూర్వక హామీ ఇచ్చి 3సంవత్సరాలైనా పట్టించుకోవటంలేదని వారు విమర్శించారు. పైగా బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, హర్యానా ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల కోసం రైతుల భూములను బలవంతంగా తీసుకొంటున్నాయని,దానిని వ్యతిరేకించి పోరాడుతున్న రైతులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నాయని,టియర్ గ్యాస్ ప్రయోగం,లాఠీచార్జీలు,ముళ్ళ కంచెలతో రైతుల ఢిల్లీ మార్చ్ ను అడ్డుకొంటున్నారని అన్నారు.ఇప్పటికే వందలాది మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు.బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. కనీస మద్దతు ధర చట్టం కోసం, వ్యవసాయ రంగ రక్షణ కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న రైతాంగ వుద్యమంలో రైతులంతా భాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోవ్యవసాయ ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న 22లక్షల మంది కౌలురైతులు ఎలాంటి హక్కులు లేకుండా, ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపుకు నోచుకోకుండా వున్నారని అన్నారు.2011 భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు బందు,రైతుభరోసా, రుణమాఫీతో సహా అన్నిరకాల సదుపాయాలను వీరికి వర్తింపజేయాలని అన్నారు. 9వ తేదీ నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కౌలురైతుల సమస్యతోపాటు సమగ్ర పంటల భీమా పై ముఖ్యమంత్రి విధాన ప్రకటన చేయాలని బిక్షపతి, ఐలయ్యలు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఋణమాఫీ, రైతుభరోసాలను వెంటనే అమలు చేయాలని,ఫార్మా, ఇథనాల్ తదితర కంపెనీల కోసం రైతుల నుండి బలవంతపు భూసేకరణను నిలుపుదల చేయాలని సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈసమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సత్యనారాయణ (ఉపాధ్యక్షులు),మోకాళ్ళ మురళీకృష్ణ,గుజ్జు దేవేందర్, గట్టి క్రిష్ణ, భూక్యా నర్సింగ్,బొమ్మెడ సాంబయ్య,కలకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 10, 11, 12 తేదీలలో కులీ కుతుబ్ షా స్టేడియంలో

# సీఎం కప్ క్రీడా పోటీలు



విశ్వంభర, బహదూర్పుర: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా బహదూర్పుర మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఈనెల 10, 11, 12 తేదీలలో కులి కుతుబ్ షా స్టేడియంలో నిర్వహించనున్నట్లు బహదూర్పురా తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఫుట్బాల్, వాలీబాల్ కోకో కబడ్డీ. అథ్లెటిక్స్ యోగ పోటీలలో కళాశాల మరియు పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక యువకులు ఈ పోటీల్లో పాల్గొన వచ్చని ఆయన వివరించారు. ఈ క్రీడా పోటీలు పదో తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. అసక్తి కలిగిన వారు https.//cmcup2024.telanagana.gov. in లేదా బహదూర్పురా తహసీల్దార్ ను సంప్రదించవచ్చునని పదో తేదీన ఉదయం 10 గంటలకు కులీ కుతుబ్షా స్టేడియంలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సీఎం కప్ క్రీడా పోటీలను చార్మినార్ శాసనసభ్యులు మీ జుల్ఫికార్ అలీ మరియు బహదూర్పురా శాసనసభ్యులు మహమ్మద్ ముబీన్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ క్రీడాల్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జిల్లాస్థాయి క్రీడాలకు అర్హత కల్పించినట్లు తెలిపారు.

## యువత కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేలా ప్రోత్సహించండి



విశ్వంభర, ఆమనగల్లు: యువతను కాంగ్రెస్ పార్టీలో చేర్పించడానికి తగిన కృషిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నారు. ఆమనగల్ పట్టణానికి చెందిన వస్పుల శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ ఆమనగల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన నేప థ్యంలో మిగతా నాయకులతోపాటు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ని మహేష్ కుమార్ గౌడ్ అభినందించి జిల్లాలో మండల,పట్టణ కేంద్రాల్లో యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వం పై ప్రతి పక్షాల దుష్ప్రచారంపై దృష్టిసారించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శ్రీకాంత్ కి సూచించారు.

## 30వ రోజుకు చేరిన ముంపు బాధితుల ధర్నా




విశ్వంభర, అమీన్పూర్: సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ పెద్ద చెరువులో మునిగిన తమ ప్లాట్లను కాపాడాలనీ 30వ రోజుకు చేరిన ముంపు బాధితుల నిరవధిక సమ్మె. అమీన్పూర్ ముంపు బాధితుల ఛైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. 1984 అమీన్పూర్ లో దాదాపు 5,000 మంది కూడబెట్టిన డబ్బులతో ప్లాట్లు కొన్నారు. అయితే అప్పుడు అమీన్పూర్ పెద్ద చెరువు 93 ఎకరాల్లో ఉండేదని క్రమంగా స్థానిక నాయకులు అమీన్పూర్ పెద్ద చెరువు తూములను మూసివేసి నీరు బయటకు వెళ్లకుండా చేసి చెరువు దాదాపు 463 ఎకరాలకు విస్తరింప చేశారని తమ ప్లాట్లు అందులో మునిగిపోయాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి కలిసి తమకు న్యాయం చేయాలని కోరామని అందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదని అందువల్లనే దాదాపు 30 రోజుల పాటు నిరవధికంగా సమ్మె నిర్వహించినా ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడా పెట్టి మేము కొన్న ప్లాట్లను కాపాడి తమకు న్యాయం జరిగేలా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు విషయం తీసుకుని వెళ్లాలని మీడియా ముఖంగా వారు కోరారు.

## ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ఛైర్మన్

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ మరియు రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ లు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన సుధాకర్ ఇస్లావత్, వైస్ ఛైర్మన్ మదన్ గోపాల్ లోయ , మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తింపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు. మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది. ఇల్లందు వ్యవసాయ కమిటీని ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దానన్నారు. బీఆర్ఎస్ విధ్వంస పాలన నుండి రాష్ట్రం వికాసం వైపు పయనిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్లు, జిల్లా నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలంలోని పాత ఎల్ఐసీ ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్స్ నర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయము నందు వరంగల్ (హనుమకొండ) శరత్ మాక్సివిజన్ ఐ ఆసుపత్రి వారిచేది . డిసెంబరు 09, 2024న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలలో క్యాటరాక్టు కలిగిన వారిని ఉచితంగా వారి సొంత వాహనాలలో వరంగల్లు తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి ఉచితంగా మందులు భోజన వసతి సౌకర్యము కల్పించి ఆపరేషన్ అనంతరం తిరిగి భద్రాచలంలోని మన కార్యాలయమునకు తీసుకువచ్చి దింపుతారని తెలిపారు. ఈ శిబిరమునకు వచ్చు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీసు డిపార్ట్మెంట్ వారు, తదితర హెల్త్ కార్డు కలిగిన వారు అర్హులు. వీరు శిబిరమునకు వచ్చు నప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకు రావలసినదిగా అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.

అంబేద్కర్ ఆశయాలను

## యువత ఆదర్శంగా తీసుకోవాలి



విశ్వంభర, పరిగి: అంబేద్కర్ ఆశయాలను యువతి యువతి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి, రామ్మోహన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని ఖుదాన్పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేశారు. ఖుదాన్పూర్ గ్రామంలో అంబేద్కర్ ఆశయవాదులందరూ వాడవాడనా ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం దగ్గరికి భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ. రాంమోహనరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు రాణించాలంటే మార్గం గ్రామాలలో ఉండే యువత కచ్చితంగా చదువుకున్నప్పుడే జీవితాలు అభివృద్ధి సాధించడం జరుగుతుందనిపేర్కొన్నారు. చదువు గురించి చదువు విలువల గురించి గ్రామంలోని ఓ సంఘటనను ఉదాహరణగా చెప్తూతూ ప్రజలకు అర్థమయ్యే విధంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివరించారు. అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలంటే చదివే మార్గం కావున అందరూ చదువు పట్ల శ్రద్ధగా ముందుకు వెళుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు . డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, డీసీసీ ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, పరిగి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అయూబ్, డీసీసీ కార్యదర్శి రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎర్రోళ్ల బాలరాజ్, కృష్ణయ్య, సాయిలు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

విశ్వంభర, నారాయణఖేడ్: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిత్యంతో పని చేయడానికి సిద్ధంగా ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి , జైరాబాద్ ఎంపీ సురేష్ శెట్ కార్ అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో టీఎస్ యూటీ ఎస్ సంగారెడ్డి జిల్లా 6వ విద్యా మహాసభలలో వీరు పాల్గొని మాట్లాడారు . వీరితోపాటు ప్రముఖ ప్రొఫెసర్ నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ ఉన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట జిల్లా టీఎస్ యూటీఎఫ్ ఫెడరేషన్ సంఘం అధ్యక్షులు,ఉపదక్షులు,కార్యదర్శులు,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి, ఎంపీ



విశ్వంభర, మహబూబాబాద్: డోర్నకల్ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని శంకుస్థాపన చేశారు. మరిపెడ పట్టణ కేంద్రంలో అమృత్ డ్రింకింగ్ వాటర్ సరఫరా కార్యక్రమానికి శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల మోడల్ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అబ్బాయిపాలెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ను ప్రారంభించి అనంతరం కందికొండ అయ్యగారి పల్లి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ , కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి ,డాక్టర్ పులి అనిల్ కుమార్ ,నూకల అభినవ్ రెడ్డి , అడిషనల్ కలెక్టర్ జేసీ,ఎస్పీ అధికారులు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకందని డబల్ బెడ్ రూాం ఇండ్లు


○ మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లత



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలంలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య (ఎంఎంఎస్) అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ భద్రాచల పట్టణంలో అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక అద్దెల కట్టలేక దుర్భర జీవితాన్ని కడుపుతున్నారని ఏ ప్రభుత్వ వచ్చిన పేదలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో కట్టించిన 88 డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అధిక శాతం ఆర్థికంగా ఉన్న వాళ్లకు తమకు అనుకూలమైన వాళ్లకు ఇల్లు ఇవ్వడం జరిగిందని, రెండో సారీ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో కూడా పేదలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఇంద్రమ్మ ప్రభుత్వం అంటే పేద ప్రజలకు సొంతింటి కలను దూరం చేయడమేనని అని, గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో పేద ప్రజలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడిసె వాసులకు గత తహసీల్దార్ గత ఆర్డీఓ ఇచ్చిన హామీలు హామీలు నీటి మీద రాతలేనా అని ఆవేదన చెందారు. ప్రస్తుత తాహసీల్దార్ ఆదివారం నామమాత్రంగా గ్రామసభ నిర్వహించుకొని అతి ఉత్సాహం ప్రదర్శించారని దుయ్యబట్టారు. తాహసీల్దార్ తీసుకున్న నిర్ణయం పేద ప్రజల సొంతింటి కల గానే మిగిల్చే ప్రయత్నం అని, తాహసీల్దార్ చేస్తున్న పేదల వ్యతిరేక విధానాన్ని మహాజన మహిళా సమైక్య తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తాహసీల్దార్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మాజీన మహిళా సమైక్య ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ మహిళ సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణవేణి, పట్టణ నాయకురాలు బొమ్మన వేణి జ్యోతి, దేపాక నాగదుర్గ, రావుల నిర్మలమ్మ, దుబ్బల కళావతి, మడకం సత్తిబాబు, మాట్ల సంపత్ బుర్ర నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి

- బీజేపీ సీనియర్ నాయకుడు జంగం జైపాల్



విశ్వంభర, మర్పల్లి: వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రం లో బీజేపీ సీనియర్ నాయకులు కాంటేస్టడ్ జడ్పీటీసీ జంగం జైపాల్ పత్రిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు ఏకపక్షంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు వేయడం సరికాదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీలలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ నాయకులను చేర్చుకొని ప్రభుత్వ పథకాలను వారి ద్వారా అందించి, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే లబ్ధిచేకుర్చే కుట్ర జరుగుతోందని వారు ఆరోపించారు. గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగిస్తున్న అధికారులు కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతు ప్రభుత్వ పథకాల్లో, ఇండ్ల మంజురు లో అవకతవకలకు పాల్పడితే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. ఇందిరమ్మ కమిటీలు తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల మంజురులో కేంద్ర ప్రభుత్వ వాటా పీయంఏవై పథకం ద్వారా మంజూరు చేయనున్నారు అని ఇండ్లను నిరుపేదలకు మాత్రమే లబ్ధిచేకుర్చే విధంగా వివరాలు సేకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలారంగౌడ్ బీజేవైయం మాజీ మండల అధ్యక్షుడు శ్రీమంత్ కుమార్, బీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ నాగన్న మల్లేష్ యాదవ్, సురేష్, సంగమేష్, రమేష్, కృష్ణ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా చేసింది

- రైతులకు డబ్బులు ఇప్పిస్తే సంక్షేమం కాదా
- ఫోన్ టాపింగ్ విషయంలో మా ఫ్యామిలీ మెంబర్లు వాళ్ళ ఫ్యామిలీ మెంబర్లు గా ఎలా అయ్యారు
- గత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు కేటాయించిన స్థలంలో మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కడుతుంది
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు: గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా తయారు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం సంవత్సర కాలంలో రాష్ట్ర పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కబెడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నామని కల్వకుర్తి శాసనసభ్యులు నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్ మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెదిరె యోగేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహ్మా రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా రూపాయలను సంక్రాంతి వరకు రైతుల ఖాతాలో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన నల్గొండ సభలో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటున్నారని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేశామని ఆయన అన్నారు . గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రెండు లక్షల లోపు ఉన్న రైతు రుణాలను మాఫీ చేశామని ,కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లకు 34 కోట్లు ఒక సంవత్సర కాలంలో మంజూరు చేయించి పూర్తి చేశామని, గ్రామాలకు తండాలకు కనెక్టివిటీ కోసం బీటీ రోడ్ల కు 204 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని కల్వకుర్తి నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తెచ్చామని తెలిపారు. డీ 82 కాలువ భూ నిర్వాసితులకు డబ్బులు ఇప్పిస్తే సంక్షేమం కాదంటున్నారు. ఫోన్ టాపింగ్ విషయంలో మా ఫ్యామిలీ మెంబర్స్ వాళ్ళ ఫ్యామిలీ నెంబర్ గా ఎలా మారారు అని గత ఎమ్మెల్యే ను విమర్శించారు. గత ప్రభుత్వంలో డంపింగ్ యార్డ్ కు కేటాయించిన స్థలంలో 125 కోట్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని రాబోవు రోజులల్లో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ యాట గీతా నరసింహ మండల అధ్యక్షులు జగన్, ప్రభాకర్ రెడ్డి, బిచ్చ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

దైద నాగరాజు



**విశ్వంభర, నార్కెట్పల్లి:** మనము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం. వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, మనము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నార్కట్పల్లి జడ్పీహెచ్ఎస్ లో రక్తదాన శిబిరం నిర్వహించినారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలు తమ రక్తం ఇచ్చి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మనము స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు దైద నాగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తం స్వచ్ఛందంగా ఇవ్వడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలను మెమెంటోల తో సత్కరించారు.

## కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలు అభివృద్ధి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల రాజు ముదిరాజ్



**విశ్వంభర, దోమ:** దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. బోయిని శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అయినాపూర్ ఆశన్న గౌడ్ కోరిక మేరకు వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ తో వచ్చిన రూ.34,000 వేల చెక్కును ఈడిగి ఆశన్న గౌడ్ బాధితుడికి అందజేసినట్టు బీసీ జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రఘు, బుసని వెంకటయ్య, నర్సప్పోల్ల అంజిలయ్య, సాకలి అంజిలయ్య, పిల్లి అంజిలయ్య, సైదుపల్లి అంజిలయ్య, కుమ్మరి దస్తయ్య, మేకల భీమయ్య, పిట్ల చిన్న నర్సింలు, బుసని వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి కళ్యాణ లక్ష్మి ఎంతో భరోసా



**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ నారాయణ గార్డెన్లో జరిగిన మేడిపల్లి ఘట్కేసర్ కీసర మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆదివారం 407 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , బోడుప్పల్ మేయర్ అజయ్ గౌడ్, పిర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, కార్పొరేటర్స్ , కౌన్సిలర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు, ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ ఛైర్మన్ కొండల్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల రిసెప్షన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ అనిల్ కుమార్ భావన నల రిసెప్షన్ (విందు) కార్యక్రమాన్ని తలకొండపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఉప్పల వెంకటేష్ అందించిన చీరలను మహిళలకు అందజేసి రిసెప్షన్ కు ఆహ్వానించారు. అదేవిధంగా కడ్తాల మండలం నుంచి భారీ వాహనాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు సుమారు 3000 మందికి పైగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను బీఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంప శ్రీనివాసులు, జోగు వీరయ్య, దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## తక్షణమే ఫీజు రీయంబెర్స్మెంట్ విడుదల చేయాలి

**విశ్వంభర, భూపాలపల్లి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సెంటర్ లో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని నిరసన చేపట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులని మోసం చేసింది అని అన్నారు. తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ , డైట్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలు

- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**విశ్వంభర, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ లో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న మార్పునకు అనుగుణంగా మనం నేర్చుకునే విద్యా అలవాట్లు కూడా మారాయని, ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యలో సైతం చాలా మార్పులు రావడం మంచి విషయం అన్నారు. విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని దాని సాధనకు కృషి చేయాలని, విద్యార్థుల ఆసక్తిని గమనించి ఉపాధ్యాయులు వారిని ఆదిశగా ప్రోత్సహించాలన్నారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక సంఘర్షన పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యార్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాలల్లో గెలుపొందిన పలు పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ధి

- ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుంది అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ కు చెందిన నర్సింహ్ తలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆర్థికస్థితులు బాగలేక వారు సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది. 2,00,000(రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు అయ్యింది .ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు .ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,రుద్ర యాదగిరినేత పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లోని వంశీ కన్య స్వామి స్థానిక రామాలయ ఆవరణలో స్వామి అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప పడినీ అరటి బెరడులతో వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. 18 మెట్లపై ప్రత్యేకంగా అలంకరణలు చేసి జ్యోతులను వెలిగించారు. గురు స్వామి రామచంద్ర చారి ఆధ్వర్యంలో స్వామివారికి మహా పడిపూజ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా. ఆ ప్రాంతం పరిసరాలు మొత్తం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది. స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు భజనలు కీర్తనలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్ర చారి గురుస్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. కఠిన దీక్ష చేసిన స్వాములు ఇరుముడి కట్టుకొని స్వామివారికి భక్తితో నీతిని సమర్పిస్తారని అన్నారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులు సమాజానికి ఈ తోడికంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అన్ని రంగాల్లో కూడా తోడు ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు స్వాములు, మురళి పంతులు, జంగం శ్రీనివాస్, బాయికాడి రామన్న, రాములు, పరంధాం, రాజు శ్రీహరి, సుధీర్ చంద్ర, సురేంద్ర సాయిరాం, నరేష్, అధిక సంఖ్యలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేరస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**విశ్వంభర, కల్వకుర్తి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిమొదటి సంవత్సరం దిగ్విజయంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సందర్భంగా కల్వకుర్తి నియోజక వర్గంలో గత పది రోజుల నుంచి ప్రజా విజయోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఆదివారం చివరి రోజు పత్రిక సమావేశం ఏర్పాటు చెశారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కల్వకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కల్వకుర్తి నియోజకవర్గ విజయోత్సవాల నిర్వహణ కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెదిరె యోగెశ్వర్ రెడ్డి పత్రికా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

## యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేష్ యాదవ్



**విశ్వంభర, రామన్నపేట:** భువనగిరిలో జరిగిన యాదవ విద్యావంతుల వేదిక జిల్లా స్థాయి సమావేశాల్లో భాగంగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ లు రామన్నపేట మండలం, జనంపల్లి గ్రామానికి చెందిన బాత్క నరేష్ యాదవ్ ను, యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకటించడం జరిగింది.

## 4 వేల ఎకరాలకు నీటి విడుదల

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెడ్డి



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువల పరిధిలోని 4,వెయిల ఎకరాలకు ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రెడ్డి సాగునీరు విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్ల వాగు ప్రాజెక్ట్ ద్వారా కుడి ఎడమ కాలవలకు దాదాపు 4వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. అలాగే నల్లవాగు ప్రాజెక్టును మరింత అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నల్లవాగు ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి సెక్టార్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను గత కొన్ని రోజుల క్రితమే విడుదల చేశాం అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల నుండి బీఆర్ఎస్ నాయకులు నల్లవాగు ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారి సొంత లాభం కోసమే వారి పంటల కోసమే నీటిని విడుదల చేసేవారు. పేద ప్రజల కోసం ఏ మాత్రం పట్టించు కోలేదు అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యాదవ్ రెడ్డి,గుండు నరేందర్, గుండు మోహన్,బండారి సాయిలు,శ్యామ్ ముదిరాజ్,జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, మల్లొడ్డి తుకారం, వీర చరి, లక్ష్మయ్య, జైరాజ్,మోహన్ రెడ్డి, రాజేందర్ పాటిల్,ఈగ మోగులయ్య, జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, నరస గౌడ్,గైనీ హనుమంతు, భూమ్ గోండా,రమేష్,నారాయణ, దేవాదాస్,పండరి,కృష్ణ,తేజ రావు, మాసన్ పల్లి కృష్ణ, హన్మండ్లు కురుమ,రామ కిషన్, ఇరిగేషన్ డిఈఈ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం



**విశ్వంభర, మహబూబాబాద్ :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, లతో కలిసి మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద, అంచనా రూ. 25.58 కోట్లు, మహిళ సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నాయకులను కలిసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్దల దశరథ కురుమ



**విశ్వంభర, మహేశ్వరం :** మండల కేంద్రంలో కురుమ సంఘం కుల పెద్దలను రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్దల దశరథ కురుమ కలిశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షుడు ఏరిగి సత్తయ్య కురుమ, మాగేశ్వరం మండల అధ్యక్షుడు రాయప్ప కురుమ, సహకార బ్యాంకు డైరెక్టర్ పోల్కం బాలయ్య కురుమ, ఉప అధ్యక్షుడు మిద్దింటి బాలరాజు కురుమ,మిద్దింటి యాదగిరి కురుమ, అష్ణగారి బాలయ్య కురుమ, పోల్కం రవి కురుమ, పోల్కం కిష్టయ్య కురుమ, శ్రీశైలం కురుమ, చంద్రయ్య కురుమ, లక్ష్మయ్య కురుమ, లింగం కురుమ, తుదిపరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా రథోత్సవం



**విశ్వంభర, భద్రాచలం :** శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం ఘనంగా నిర్వహించారు.

శ్రీ సాయిబాబా మందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయినామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో మాకంతా.. వాటా ఇవ్వాల్సిందే



**విశ్వంభర, భద్రాచలం:** రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి, తాళ్ల రవికుమార్, బండ నాగేశ్వరరావు, అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో (33 కులాల కన్వీనర్ల) వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాలనుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 %రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులుబోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు కొమ్మనాపల్లి రమణ ఏకుల రామచంద్రరావు ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో సబితా ఇంద్రా రెడ్డి



**విశ్వంభర, బడంగ్ పేట్:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎస్పీఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి సోదరుడి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి , చిగురింత పెద్ద నరసింహారెడ్డి , కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి ,అత్తాపురం శ్రీనివాసరెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్,తిమ్మని గిరేష్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సమిరెడ్డి వెంకటరెడ్డి, ఏనుగు రామిరెడ్డి సిద్దాల బీరప్ప, పోరెడ్డి వెంకటరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క సంస్మరణ సభ



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 23వ వార్డులో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క సంస్మరణ సభను మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల నర్సక్క, హనుమాన్లు ఏర్పాటు చేసారు. ఇట్టి సంస్మరణ సభకు జ్యోతక్క కుమారులు కొమిరెడ్డి కరంచంద్ ,విజయ్, ఆజాద్ లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే లు కొమిరెడ్డి జ్యోతి అక్క రాములు పదవిలో ఉండగా ప్రతి ఒక్కరిని సొంత వారిగా భావించి కష్టసుఖాలలో ముందుండి మెట్ పల్లి పట్టణ ప్రజలకు ఎనలేని సేవలు చేశారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజల సమస్యలను వారి కుమారులుగా మేము నెరవేరుస్తామని అన్నారు.

## సీఎం ప్రమాణస్వీకారోత్సవంలో దొంగల చేతివాటం

**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో దేవేంద్ర ఫడణవీస్ సీఎంగా ప్రమాణస్వీకరణ కార్యక్రమంలో దొంగలు తమ చేతి వాటం చూపించారు. వేల సంఖ్యలో వచ్చిన ప్రజల నుంచి బంగారం, విలువైన వస్తువులు కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆజాద్ మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖులతో కలిపి దాదాపు 5 వేల మందికి పైగా హాజరయ్యారు. ఈ క్రమంలోనే కొందరు కేటుగాళ్లు 13 బంగారు గొలుసులను కాజేసినట్లు సమాచారం. మరికొందరి నుంచి రూ. 12 లక్షలకు పైగా విలువైన వస్తువులను చోరీ చేశారు. ఓ మహిళ 20 గ్రాముల నగ పోయిందని తెలిపారు. ఇలా 13 మంది ఫిర్యాదు చేశారు. కేసులు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# 'చలో ఢిల్లీ'లో హైటెన్షన్

- పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం
- రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం
- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత
- 16 మంది రైతులకు గాయాలు




**ఢిల్లీ:** ఢిల్లీ శంభు సరిహద్దు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు 12 కీలక డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆదివారం రైతు సంఘాల నేతలు చేపట్టిన చలో ఢిల్లీ పాదయాత్ర రణరంగంగా మారింది. పంజాబ్, హర్యానాల నుంచి రైతులు ఆదివారం మధ్యాహ్నానికి పెద్దసంఖ్యలో శంభు సరిహద్దుకు చేరుకున్నారు. అక్కడి నుంచి పాదయాత్రగా ఢిల్లీ చలో కార్యక్రమాన్నిపున:ప్రారంభించారు. చలో ఢిల్లీ ర్యాలీలో భాగంగా ఢిల్లీ శంభు నుంచి ముందుకెళు న్న రైతులను పోలీసులను అడ్డుకున్నారు. ఈ మేరకు అన్నదాతలపై పోలీసులు మరోసారి తమ ప్రతాపం చూపించారు. అనంతరం రైతులను చెదరగొట్టేందుకు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. అయితే ఈ ర్యాలీలో రైతులు లేరని పోలీసులు చెబుతున్నారు. తమకు చెప్పిన 101 మంది ఇతరులు ర్యాలీలో పాల్గొన్నారంటూ పోలీసులు ఆరోపిస్తున్నారు. అందుకే అడ్డుకున్నామని పోలీసులు చెప్పుకొచ్చారు. కాగా, ఈ ఘటనలో దాదాపు 16 మంది రైతులు గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మీడియాతో మాట్లాడారు. గాయపడిన రైతుల్లో ఒకరికి వినికిడి శక్తి కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, ఇతర సమస్యలు పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు, రైతులపై హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించిన విషయం తెలిసిందే. మరోవైపు, తమ డిమాండ్లపై చర్చలు జరిపేందుకు ఇప్పటివరకు కేంద్రం నుంచి ఆహ్వానం రాలేదని రైతులు వెల్లడించారు. అయితే తమతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా లేదన్నారు. అందుకే చలో ఢిల్లీని ఆదివారం తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు రైతులు చెప్పారు. కానీ మళ్లీ ఉద్రిక్తతలకు దారి తీసింది.

### 300వ రోజు..

హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయినట్లు చెప్పారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లు నెరవేర్చాలని రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖీమ్ పూర్ ఖేరి ఘటనలో మృతిచెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కైందని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, ఎన్ హెచ్ 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. అంబాల జిల్లాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 విధించారు. శంభు సరిహద్దు వద్ద రైతులను అడ్డుకునేందుకు కాంక్రీట్ దిమ్మలు, ఇనుప బారిగేట్లను ఇప్పటికే ఏర్పాటు చేయించారు. ఢిల్లీ వైపు నిరసనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం మొదలైంది. ఈ క్రమంలో టియర్ గ్యాస్ ప్రయోగించే స్థాయికి చేరుకుంది.

# నిధుల వినియోగంలో కేరళ విఫలం



**కేరళ:** వయనాడ్‌లో వరదల సమయంలో కేంద్రం నిధులను కేటాయిస్తే.. వాటిని ప్రజలను ఆదుకునేందుకు వినియోగించడంతో కేరళ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ సీనియర్ నేత ప్రకాష్ జవదేకర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన కేరళ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి ద్వారా నరేంద్ర మోదీ ప్రభుత్వం కేరళకు తగినన్ని నిధులు సమకూర్చిందన్నారు. కానీ పినరయి ప్రభుత్వం వాటిని వినియోగించకుండా ఆలస్యం చేస్తూ..అందుకు కేంద్రాన్ని నిందిస్తోందని ఆరోపించారు. ఎస్‌డీఆర్ఎఫ్ కింద రూ. 500 కోట్లు, ఎన్డీఆర్ఎఫ్ ద్వారా రూ.700 కోట్లను కేంద్రం కేటాయించిందని.. అయినా వాటిని రాష్ట్ర ప్రభుత్వం బాధితుల కోసం ఉపయోగించలేదని అన్నారు. వయనాడ్ విలయం సమయంలో దేశవ్యాప్తంగా ప్రజలు పెద్ద మొత్తంలో ఇచ్చిన విరాళాలను కేరళ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. వయనాడ్ బాధితులకు పునరావాస కల్పనపై రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఇటీవల చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ కేరళలోని అధికార, ప్రతిపక్షాలు కేంద్రంపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదనే విషయం కోర్టులో బయటపడిందని అన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు

ఎన్సీపీ అధినేత శరద్ పవార్



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ వ్యాఖ్యానించారు. షోలాపూర్ జిల్లాలోని మర్కద్వాడిలో యాంటి-ఈవీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహారాష్ట్రలో ఈవీఎంలపై ప్రజల్లో విశ్వాసం లేదని, అయినా ఓటు వేశారన్నారు. అమెరికా, ఇంగ్లాండ్‌తో సహా ప్రపంచమంతా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తోందని, కానీ భారత్‌లో మాత్రమే ఈవీఎంలు ఎందుకు? ఇక్కడి ప్రజలు బ్యాలెట్‌లతోనే ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారని పేర్కొనారు. ఎన్నికల ప్రక్రియపై స్థానిక ప్రజల్లో ఎలాంటి ఫిర్యాదులున్నా.. తనకు అందజేయాలని వాటిని ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిస్తానని శరద్ పవార్ తెలిపారు. మరోవైపు ఎన్నికల్లో ఈవీఎంలను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ.. ఎంవీఏ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసేందుకు నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారంతా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహాయుతి గెలుపొంది ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే.

## ఇన్ఫార్మర్ నెపంతో చంపేశారు!

**ఛత్తీస్‌గఢ్:** పోలీసు ఇన్‌ఫార్మర్ అనే నెపంతో మావోయిస్టులు ఓ మహిళను చంపిన ఘటన ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకుంది. తెలంగాణ పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా పని చేస్తున్నారనే అనుమానంతో బీజాపూర్‌కు చెందిన లాడెడ్ గ్రామస్థురాలు యాలం సుక్రా (40) అనే మహిళను, ఆమె భర్తను అర్ధరాత్రి మావోయిస్టులు కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. అనంతరం వారిని సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకువెళ్లి.. మహిళను గొంతు కోసి, హత్య చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం మహిళ భర్తపైనా కర్రలతో దాడి చేశారన్నారు. మృతురాలు 2017 నుంచి తెలంగాణ పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నారని.. అందుకే హత్య చేసినట్లు మావోయిస్టులు ఘటనాస్థలిలో వదిలిన లేఖను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్‌లోని బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది మావోయిస్టుల దాడిలో 60మందికి పైగా మృతి చెందారు. నాలుగు రోజుల వ్యవధిలో నలుగురిని హత్య చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మావోయిస్టుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

# డిండిలో మహా పడిపూజ మహోత్సవం



**విశ్వంభర, డిండి :** మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా పడిపూజ మహోత్సవంలో ఎంతో సంతోషంగా ప్రజలు అయ్యప్ప స్వామి వారి కృప ఉంటుందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రీపతిరావు. ఎలకుర్తి మల్లేష్ గురు స్వామి, తిరుపతయ్య గురుస్వామి కృష్ణ గురుస్వామి, శ్రీనివాస్ గురు స్వామి, వెంకటయ్య గురుస్వామి, మల్లేష్ గురుస్వామి, రాంబాబు గురుస్వామి, మధు గురు స్వామి, హుస్సేన్ గురుస్వామి, మహేష్ స్వామి, సురేష్ స్వామి, రాజు స్వామి, విజయ్ స్వామి, అజయ్ స్వామి, రాఘవేందర్ స్వామి, రామకృష్ణ స్వామి, రమేష్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన ప్లాట్ లలో మన ఇల్లు

ఏకశిలా ఫ్లాట్ ఓనర్స్




**విశ్వంభర, పోచారం :** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ , కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ ఆదివారం సమావేశం నిర్వహించారు. 1985లో ఏకశిలా నగర్ వెంచర్ చేసి ప్లాట్లు ఏర్పాటు చేస్తే, 2007 లో వ్యవసాయ భూమిగా ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిల్డర్ వెంకటేష్ కబ్జా చేయాలని ఎన్నో ఏండ్ల నుంచి ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం కలిసికట్టుగా మన ఫ్లాట్లలో ఇల్లు కట్టుకొని మన కల నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఓనర్లతో సమావేశం నిర్వహిస్తామని వాళ్లు తెలియజేశారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం




**విశ్వంభర, వరంగల్ జిల్లా :** వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన నాగెల్లి సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సురేష్ ఇంటికి వెళ్లి దగ్గర ఉండి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కుటుంభం సభ్యులకు ధైర్యం చెప్పి కొంత నగదును సురేష్ కు అందజేశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఏ సమయం అయినా తనను సంప్రదించాలని ధైర్యం చెప్పారు ఈగ మల్లేశం. వీరితో పాటు వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, సీనియర్ నాయకులు సిలువేరు కుమార స్వామి, వర్ధన్నపేట కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు తుమ్మల యాకయ్య, కరిమిళ్ళ సంపత్ రావు, సిలువేరు రాజు, రాజాలు, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులకు ఘన సన్మానం



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా డీఎస్సీ ఫలితాలు విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాలలో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులే ఎక్కువమంది ఉన్నారు అలాగే ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పది అని వారు అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు.

## విగ్రహా ఆవిష్కరణకు రాని వారు తెలంగాణ వ్యతిరేకులు అని వ్యాఖ్యానించడం హాస్యస్పదం



**విశ్వంభర, హైదరబాద్:** తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కు రాని వారు తెలంగాణ వ్యతిరేకులు అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యస్పదం అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ రావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పోరాడిన అనేక మంది ఉద్యమకారుల మరణానికి కారణమైన కాంగ్రెస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు అని అన్నారు. తెలుగు తల్లి ఆధిపత్య సంస్కృతి కి ప్రత్యామ్నాయం గా ప్రజలు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకొని ఉద్యమానికి స్ఫూర్తిని నింపి పోరాటాన్ని విజయాలకు చేర్చిన ప్రదాత ను మార్చే ప్రయత్నం చేస్తున్నారు.తెలంగాణ తల్లి ని కాంగ్రెస్ తల్లి గా మార్చి అభయ హస్తాన్ని పెట్టి ఎన్నికల ప్రచార కర్త గా మార్చి ఏర్పాటు చేస్తే అసలైన తెలంగాన ఆమోదించదు అని అన్నారు .ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు, ఏడవ హామీ ప్రజాస్వామ్య పునరుద్ధరిస్తామని చెప్పిన మాట ఆచరణ లో పోలీస్ రాజ్యంగా మారింది. బాలికల నుండి మహిళల వరకు, రైతు నుండి కౌలు రైతుల వరకు, నిరోద్యోగి నుండి ఉద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలపై,అస్తిత్వం పై దాడులు కొనసాగిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదు అని హెచ్చరించారు.

# ఏపీలో రక్తమోడిన రహదారులు

- చెట్టును ఢీకొట్టిన కారు ఘటనలోనలుగురి దుర్మరణం
- కారుకు పూజలు చేసుకొని తిరిగి వస్తుండగా ప్రమాదం
- బైకును ఢీ కొట్టిన లారీ.. ముగ్గురి మృతి





**విశ్వంభర, ఆంధ్రప్రదేశ్:** ఏపీలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పల్నాడు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబోట్లవారిపాలెం సమీపంలో బైకును లారీ ఢీకొట్టగా ముగ్గురు మృతి చెందారు. వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఓ కారు అదుపుతప్పి ఎదురుగా చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పిడుగురాళ్లలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ నిద్ర మత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు చెప్పారు. కాగా, తెలంగాణలోని కొండగొట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొత్త కారుకు పూజ చేసుకుని తిరిగి వస్తుండగా..ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతులను శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం సిరిపురానికి చెందిన వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మృతులు సురేశ్, వనిత, యోగులు, వెంకటేశ్వర్లుగా గుర్తించారు. ఇదిలా ఉండగా, కొత్తగా కారు కొనుగోలు చేసి నెల రోజులు కూడా కాలేదని, దీంతో ఈ కారుకు పూజలు చేసుకొని తిరిగి వస్తుండగా.. ఆదివారం తెల్లవారుజామున ఏపీలోని అద్దంకి, నార్కెట్ పల్లి రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. ఈ కారులో మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. ఇందులో ప్రణయ్, ఆదిలక్ష్మి, శ్రీనివాస్ రావు, కౌసల్యకు గాయాలయ్యాయి.

**బైకును ఢీ కొట్టిన లారీ..**

బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబోట్లవారిపాలెం సమీపంలో బైకును మట్టిలోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అత్త, అల్లుడు, కుమార్తె మృతి చెందారు. మృతులు మేదరమెట్ల వాసులుగా గుర్తించారు. చీరాల మండలం వాడరేవుకు సముద్రస్నానానికి వచ్చి ముగ్గురు తిరిగివస్తుండగా.. అన్నంబోట్లవారిపాలెం సమీపంలోకి వచ్చేసరికి రహదారి పనులు చేస్తున్న మట్టి టిప్పరు, స్కూటీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో షేక్ మస్తాన్ వలి(30), షేక్ అమీరున్ (20) దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన షేక్ చిన బుడెమ్మ(40)ను చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పర్చూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శబరిమలకి వెళ్లే భక్తులకు శుభవార్త

### జనవరిలో 34 అదనపు సర్వీసులు



**విశ్వంభర, అమరావతి:** శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. భక్తుల రద్దీ దృష్ట్యా తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటికే పలు రైళ్లు నడుపుతోన్న దక్షిణ మధ్య రైల్వే.. తాజాగా జనవరి మాసంలో ప్రత్యేకంగా 34 అదనపు సర్వీసులు నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్ – కొట్టాయం, కొట్టాయం – సికింద్రాబాద్, మౌలాలి – కొట్టాయం, కాచిగూడ – కొట్టాయం, మౌలాలి – కొల్లం మధ్య జనవరి 3 నుంచి ఫిబ్రవరి 1వరకు ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి.

**ఈ రూట్లలోనే సర్వీసులు..**

హైదరాబాద్ – కొట్టాయం – సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు (07065/07066) బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేలం, సులేహల్లి, యాద్గిర్, కృష్ణ, రాయ్‌చూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, గుత్తి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిశ్చూర్, అలువ, ఎర్నాకుళం టౌన్ స్టేషన్ల మీదుగా మంగళ, బుధవారాల్లో మొత్తంగా ఎనిమిది సర్వీసులుందించనున్నాయి.

**మౌలాలి-కొట్టాయం - సికింద్రాబాద్..**

మౌలాలి–కొట్టాయం – సికింద్రాబాద్ (07167/07168) ప్రత్యేక రైళ్లు చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిశ్చూర్, అలువ, ఎర్నాకుళం, ఎట్టుమానూర్ స్టేషన్ల మీదుగా శుక్ర, శనివారాల్లో రాకపోకలు సాగించనున్నాయి.

**కాచిగూడ -కొట్టాయం- కాచిగూడ..**

కాచిగూడ –కొట్టాయం– కాచిగూడ (071/07170) ప్రత్యేక రైళ్లు మల్కాజ్‌గిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలర్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాలక్కడ్, త్రిశ్శూరు, అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్ స్టేషన్ల మీదుగా ఆది, సోమ వారాల్లో సర్వీసులందించనున్నాయి.

**మౌలాలి-కొల్లం- మౌలాలి..**

మౌలాలి–కొల్లం– మౌలాలి (07170/07172) ప్రత్యేక రైళ్లు భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పెట్టై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొడన్నూరు, పాలక్కాడ్, త్రిశ్శూరు, అలవు, ఎర్నాకుళం, ఎట్టుమానూర్, కొట్టాయం, చెంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, కాయంకుళం స్టేషన్ల మీదుగా శని, సోమవారాల్లో రాకపోకలు కొనసాగించనుంది. ఈ రైళ్లలో ఏసీ బోగీలతో పాటు స్లీపర్, జనరల్ కోచ్‌లు సైతం ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు.

## నోటీసు ఇస్తేనే విచారణకు వస్తా

### ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి

**విశ్వంభర, పులివెందుల:** సోషల్ మీడియా కేసులో విచారణకు రావాలని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి ఇంటికి పోలీసులు వెళ్లారు. వైసీపీ సోషల్ మీడియా కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న రాఘవరెడ్డి నెల రోజులుగా పరారీలో ఉన్నాడు. కడప కోర్టులో ముందస్తు బెయిల్‌కోసం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు కొట్టేసింది. ఆ తర్వాత హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 12 వరకు రాఘవరెడ్డిని అరెస్టు చేయవద్దని విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిందితుడు రాఘవరెడ్డి ఆదివారం పులివెందులలో ప్రత్యక్షమయ్యాడు. విషయం తెలుసుకున్న పులివెందుల పోలీసులు విచారణకు రావాలని అతడి ఇంటికి వెళ్లారు. మౌఖికంగా చెబితే రానని, నోటీసు ఇస్తేనే విచారణకు వస్తానని రాఘవరెడ్డి పోలీసులకు చెప్పినట్లు సమాచారం. ఎలాంటి చర్యలు తీసుకోమని, విచారణకు సహకరించాలని పోలీసులు పలుమార్లు కోరినా రాఘవరెడ్డి మాత్రం నోటీసు ఇస్తేనే విచారణకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో చేసేది లేక పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగి వెళ్లారు. ప్రస్తుతం వర్రా రవీందర్‌రెడ్డి కేసులో పవన్ కుమార్ అనే వ్యక్తిని డీఎస్పీ మురళి ప్రశ్నిస్తున్నారు.

## కొనసాగుతున్న అల్పపీడనం

### డిసెంబర్ 15 వరకు మోస్తరు వర్షాలు

**విశ్వంభర, అమరావతి:** ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ తెలిపింది. ఈ మేరకు బుధవారం నాటికి శ్రీలంక–తమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. ఈ ప్రభావంతో డిసెంబర్ 15 వరకు కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రధానంగా కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ సూచించింది.

## విజయసాయిరెడ్డి శకుని లాంటి వ్యక్తి

- పాపాలు బయటకు వచ్చేకొద్దీ ట్వీట్లు పెరుగుతున్నాయ్
- వైసీపీ నేతలపై హోం మంత్రి అనిత సెటైర్లు
- విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



**విశ్వంభర, విశాఖపట్నం:** వైసీపీ నేతలపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సెటైర్లు వేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన పాపాలు బయటపడేకొద్దీ ట్వీట్లు పెరుగుతున్నాయంటూ ఎద్దేవా చేశారు. ఆదివారం విశాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడారు. వైసీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబసభ్యులపై ఆరోపణలు వస్తున్నాయని వంగలపూడి అనిత చెప్పారు. 2018లో అప్పటి హోం మంత్రి చినరాజప్ప భూమి పూజ చేసిన ఆరిలోవ పోలీస్ స్టేషన్‌కు నేడు కూటమి ప్రభుత్వంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే విశాఖ రోడ్డు ప్రమాద బాధితులకు సహకార కేంద్రం ప్రారంభించామని, రోడ్డు ప్రమాద బాధితుల సహాయానికి 7995095793 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పరంగా శిక్షణ ఇస్తున్నామని, వైసీపీ పాపాలు బయట పడుతుంటే ట్వీట్లు పెరుగుతున్నాయి. విజయసాయి, వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు నేరాల్లో భాగస్వాములయ్యారని బయటకు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలోని వ్యక్తి పట్ల విజయసాయి మాటలు బాధాకరమన్నారు. కాకినాడ పోర్ట్ వ్యవహారంలో అన్ని విషయాలు బయటకు వస్తున్నాయిని, వైసీపీ నేతలు అందరినీ బెదిరింపులకు గురిచేశారన్నారు. బియ్యం అక్రమ రవాణా మీద సీబీసీఐడీ ద్వారా దర్యాప్తు చేస్తున్నామని, ఎక్కడ భూ అక్రమాలు చూసినా, అందులో వైసీపీ నేతల పాత్ర ఉంటోందన్నారు. విశాఖలో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అక్రమాలు బయటకొచ్చాయని, గడిచిన ఐదేళ్లలో ఒక్క పోలీస్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దానిపై దృష్టి పెట్టాం. నగరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, బాడీ కెమెరాలు, నూతన ఫేస్ డిటెక్టివ్ సిస్టమ్స్ కొనుగోలు చేశామని చెప్పారు. కాగా, డ్రోన్ కెమెరాలతో గంజాయి గుర్తించి ధ్వంసం చేస్తున్నామని, ఈగల్ వ్యవస్థ అప్పుడే పని మొదలు పెట్టిందని అనిత పేర్కొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో..

- వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- బెజవాడ పోలీసులకు టీడీపీ నేత బుద్ధా వెంకన్న ఫిర్యాదు



**విశ్వంభర, విజయవాడ:** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు టీడీపీ నేత బుద్ధా వెంకన్న ఫిర్యాదు చేశారు. సీఎం చంద్రబాబుపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబును కోరారు. అనంతరం వెంకన్న మీడియాతో మాట్లాడారు. విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని వార్నింగ్ ఇచ్చారు. కాకినాడ పోర్టును బలవంతంగా లాక్కున్నారనేది వాస్తవం కాదా? ఆదాయం వచ్చే ఆస్తులను ఎవరూ అమ్ముకోరన్నారు. ఈ తరుణంలో మరి కేవీ రావు దగ్గర ఎలా తీసుకున్నారో చెప్పగలరా? 2019 నుంచి 2024 మధ్య వైసీపీ నేతలు చేసిన దారుణాలు అన్నీఇన్నీ కావని, ఎంతోమంది బాధితులు ఇప్పుడు పోలీసులకు, కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారని వెల్లడించారు. కేవీ రావు కూడా ఇదే విధంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కులాన్ని అంటగడతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తప్పు చేయలేదని.. ఆస్తులు లాక్కోలేదని నిరూపించే దమ్ము విజయసాయిరెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు. మీ తప్పులు, పాపాలను ఎత్తి చూపితే.. కులం పేరుతో కుట్రలు చేస్తారా? విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు అతనిలోని ఉన్మాదానికి పరాకాష్ఠ అని, ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. కాకినాడ పోర్టు అంశాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారని, ఆయన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఒకవేళ పోలీసులు చర్యలు తీసుకోకపోతే.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని బుద్ధా వెంకన్న అన్నారు.

## సీఆర్డీఏ భవనం డిజైన్లలో 4వ ఆప్షన్‌కు అత్యధిక ఓట్లు



**విశ్వంభర, అమరావతి:** అమరావతిలోని ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై నిర్వహించిన అభిప్రాయ సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆన్‌లైన్ విధానంలో సీఆర్డీఏ వెబ్సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా.. వారం రోజుల గడువులో 9,756 మంది పాల్గొన్నారు. ప్రతిపాదిత డిజైన్‌లలో ఆప్షన్ 4కు అత్యధికంగా 3,354 మంది ఓటు వేసి మద్దతు తెలిపారు. 3,279 ఓట్లతో ఆప్షన్ 10 రెండో స్థానంలో నిలిచింది. డిజైన్లను, ఫలితాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## కాకినాడ ఎస్ఈజెడ్‌పై చర్చకు సిద్ధమా?

### వైసీపీ నేతలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సవాల్



**విశ్వంభర, కాకినాడ:** కాకినాడ ఎస్ఈజెడ్, పోర్టు అంశంపై దమ్ముంటే తనతో బహిరంగ చర్చకు రావాలంటూ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. సెజ్ విషయంలో మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీత నిర్వహించిన ప్రెస్‌మీట్‌కు కౌంటరుగా వర్మ మీడియా సమావేశం నిర్వహించారు. కాకినాడ ఎస్ఈజడ్ వ్యవహారంలో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు తన సవాల్ స్వీకరించాలని, రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఉప్పాడ బస్టాండ్ సెంటర్ కు రావాలని స్పష్టం చేశారు. ఒకవేళ చర్చకు రాకపోతే... రైతులకు అన్యాయం చేసింది మీరేనని ఒప్పుకున్నట్లేనని వర్మ వ్యాఖ్యానించారు. కాకినాడ ఎస్ఈజెడ్‌ను ఎవరు ప్రారంభించారు.. బినామీలు ఎవరు అనేదానిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఎస్ఈజెడ్ తీసుకొచ్చింది ఎవరో వైసీపీ నేతలు మొదట తెలుసుకోవాలని హితవు పలికారు. రిజిస్ట్రేషన్ భూములకు రూ.160 కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబుది అని వర్మ వెల్లడించారు.

## నేడే టీచర్ ఎమ్మెల్సీ భవితవ్యం

- కాకినాడ జేఎన్టీయూలో జరగనున్న ఓట్ల కౌంటింగ్
- కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్
- 14 రౌండ్స్‌లో 9 టేబుల్స్‌పై ఓట్ల లెక్కింపు
- బరిలో ఐదుగురు అభ్యర్థులు



**విశ్వంభర, కాకినాడ:** ఏపీలో డిసెంబర్ 5న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక భవితవ్యం ఇవాళే తేలనుంది. త ఎన్నికల్లో యూటీఎఫ్ తరపున గెలిచిన షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఈ ఉప ఎన్నికను నిర్వహించారు. ఇందులో భాగంగానే ఈ ఉపఎన్నిక ఫలితాలు కాసేపట్లో వెలువడనున్నాయి. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. కాకినాడ జేఎన్టీయూలో జరిగే టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. 14 రౌండ్స్‌లో 9 టేబుల్స్‌పై అధికారులు ఓట్లను లెక్కించనున్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో ఐదుగురు అభ్యర్థులు నిల్చున్నారు. ఈ ఎన్నికల్లో యూటీఎఫ్ నేత బొర్రా గోపీమూర్తి, గంధం నారాయణ రావు, డా. కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) పోటీలో నిలిచారు. వీరిలో గోపిమూర్తి, నారాయణరావు మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. వీరిలో గోపిమూర్తి తొలిసారి బరిలో ఉండగా, నారాయణరావు మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. గోపిమూర్తికి యూటీఎఫ్‌తో పాటు పలు సంఘాలు మద్దతునివ్వగా, నారాయణరావుకు ఎస్టీయూ, మరికొన్ని సంఘాలు అండగా నిలిచాయి. ఈ ఉపఎన్నికలో 16,737 ఓటర్లలో 15,490 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో స్పష్టమైన మెజారిటీ రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నెల 5న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. ఈ నెల 12వ తేదీతో ఎన్నికల కోడ్ ముగియనుంది. కాగా, మొత్తం 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 92.62 శాతం టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో స్పష్టమైన మెజారిటీ రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ప్రేమోన్మాది ఘాతుకం..

### యువతి పరిస్థితి విషమం

**విశ్వంభర, కడప:** కడప జిల్లాలో దారుణ ఘటన జరిగింది. ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. తనను ప్రేమించడంలేదనే కోపంతో యువతిపై కత్తితో దాడి చేయాడు. ఈ దాడిలో యువతికి తీవ్రగాయాలయ్యాయి. కడప జిల్లాలోని వేముల మండలం కొత్తపల్లి చెందిన షర్మిలను కుల్లాయప్ప అనే యువకుడు గత కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. యువతి ఇంట్లో ఒంటరిగా ఉందనే విషయం తెలుసుకున్న కుల్లాయప్ప కత్తితో యువతిపై విచక్షణారహితంగా దాడిచేశాడు. యువతి కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్నవారు అక్కడికి రావడంతో వారిని చూసి కుల్లాయప్ప పారిపోయాడు. అయితే అప్పటికే తీవ్రగాయాలతో రక్తపు మడుగులో ఉన్న షర్మిలను చికిత్స కోసం బంధువులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువతి శరీరంపై 14 కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. యువతి పరిస్థితి విషమించడంతో పులివెందులలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. యువతి రక్తం ఎక్కువగా కోల్పోవడంతో అపస్మారక స్థితిలోకి చేరింది. దీంతో మెరుగైన వైద్యం కోసం యువతిని కడప రిమ్స్ కు తరలించారు. షర్మిల తండ్రి స్థానికంగా వీఆర్ఏగా పనిచేస్తున్నారు. ఆయన రెవెన్యూ సభలు కోసం గొందిపల్లెకు వెళ్లారు. షర్మిల తల్లి కూలి పనికి వెళ్లడంతో ఇంట్లో షర్మిల ఒక్కరే ఉన్నారు. యువతి ఒక్కతే ఉన్న విషయాన్ని తెలుసుకున్న ప్రేమోన్మాది...ఇంట్లోకి వెళ్లి షర్మిలపై కత్తితో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదు

### మాజీ మంత్రి అంబటి రాంబాబు



**విశ్వంభర, అమరావతి:** పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై, తన కుటుంబ సభ్యులపై చేస్తున్న ట్రోలింగ్స్‌పై తాను వెళ్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. వైఎస్ జగన్‌పై నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలతో వైసీపీ శ్రేణుల మనోభావాలు దెబ్బ తింటున్నాయన్నారు. వైఎస్ భారతిపై అనుచిత కామెంట్స్ చేస్తున్నారని.. వీటిపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. స్పీకర్‌గా ఉన్న అయ్యన్న పాత్రుడు కూడా తనపై, తన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. జరుగుతున్న పరిణామాలపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, అయినా ప్రయోజనం లేదన్నారు. ఈ దేశంలో నేరం జరిగిందని ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదు చేయడం లేదని అన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 173 ప్రకారం ఫిర్యాదు వచ్చిన సమాచారం తెలిసినా 14 రోజుల లోపు కేసు నమోదు చేయాలన్నారు. కానీ గత నెల 17న తాను వెళ్లి ఫిర్యాదు చేసినా ఇప్పటికీ చర్యలు లేవన్నారు. ఆర్జీవీ, పోసానిలపై ఎవరో ఫిర్యాదు చేశారని వెంటనే కేసులు నమోదు చేశారన్నారు. పోలీసులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని.. అందుకే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. టీడీపీలో చోటా నాయకులు ఫిర్యాదులు చేసినా వెంటనే చర్యలు తీసుకున్నారని, మా ఫిర్యాదులు మాత్రం చెత్త బుట్టలో పడేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలపాలని నిర్ణయించుకున్నామన్నారు. ఎస్పీ కార్యాలయంలేదా డీజీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామన్నారు.



తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు ఏడాది పూర్తయింది. గతేడాది అనూహ్యంగా అధికారంలోకి వచ్చింది మొదలు.. రేవంత్ పెద్ద ఒడిదుడుకులు లేకుండానే పాలన సాగించడం ప్రధాన విజయమని చెప్పాలి. గ్రూపు కుమ్ములాటలకు పెట్టింది పేరైన కాంగ్రెస్ పార్టీలో ఏడాది కాలంలో అలాంటివి జరక్కుండా రేవంత్ ప్రభుత్వాన్ని నడిపారు. కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో పైచేయి సాధించారు. పవర్‌లోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఏడాదిలో పార్టీ, ప్రభుత్వంలో అసమ్మతి తలెత్తకుండా సక్సెస్ అయ్యారు. మరో పక్క అధికారంలోకి వస్తే అమలు చేస్తామంటూ 66 హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మేనిఫెస్టో కంటే కూడా ఎక్కువగా ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. మహిళలు, రైతులు, యువత, పేదలు, వృద్ధులు.. ఇలా వివిధ వర్గాల కోసం ఆరు గ్యారంటీలను రూపొందించింది. తెలంగాణలో ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఏడాది గడిచేసరికి వీటిలో కొన్నింటిని మాత్రమే అమలు చేయగలిగింది కాంగ్రెస్ ప్రభుత్వం. స్థూలంగా ఇంతవరకైతే కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత అనేది కనిపించలేదని చెప్పాలి. రేవంత్ పాలనలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా విశ్వంభర ప్రత్యేక కథనం..

# ఇంట గెలిచి రచ్చ గెలిచాడు

## పొలిటికల్ మేనేజ్‌మెంట్‌లో రేవంత్ సక్సెస్

### ఎన్నికల హామీల పూర్తిగా అమలు చేయకున్నా ప్రజల్లో కనిపించని వ్యతిరేకత

కాంగ్రెస్ అంటేనే అంతర్గత కుమ్ములాటలు, ముఠా తగదాలకు కేరాఫ్ అడ్రస్ అనే ప్రచారం ఏళ్ల నుంచి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ ఉద్దండులుగా ముద్రపడ్డ కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు సొంత పార్టీలోనే అసమ్మతి తలెత్తి ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. వారికి వ్యతిరేకంగా గళం వినిపించిన సంఘటనలు ఉన్నాయి. కానీ రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్లడంతో ఏడాదిగా ఇప్పటి వరకు పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ అసమ్మతి, అసంతృప్తి జ్వాలలు కనిపించలేదు. సీఎంగా రేవంత్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన నుంచి ఇప్పటి వరకు ఆయన తనకంటూ ఓ లక్ష్మణ రేఖ గీసుకున్నారని, దాన్ని దాటక పోవడంవల్లే ఎక్కడా అసమ్మతి, అసంతృప్తి తలెత్తలేదనే ప్రచారం ఉంది. దీనికి తోడు మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఏ శాఖలోనూ రేవంత్ ఇప్పటి వరకు జోక్యం చేసుకోలేదు. బిజినెస్ రూల్స్ ప్రకారం వివిధ శాఖలకు చెందిన ఫైల్స్ తన వద్దకు వస్తే దాని గురించి తెలుసుకుంటున్నారే తప్పా.. ఆ శాఖలోని మిగతా పనుల గురించి అసలు పట్టించుకోవడం లేదనే టాక్ వినిపిస్తోంది. ఎవరైన లీడర్లు 'ఫలాన శాఖలో పని ఉంది చేసి పెట్టండి' అని అడిగితే 'ఆ శాఖ తన పరిధిలో లేదు. సంబంధిత మంత్రి వద్దకు వెళ్లి అడగండి' అంటూ ముక్కుసూటిగా చెబుతున్నట్టు తెలుస్తోంది. కొంతమంది సీనియర్ మంత్రులు తమకు తెలియకుండా తమ శాఖలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వొద్దని చెప్పడంతో ఆ శాఖకు చెందిన పోస్టులను సీఎం ఇప్పటి వరకు భర్తీ చేయలేదని తెలుస్తుంది. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో ప్రస్తుతం అందరూ సంతోషంగా ఉన్నారనే చర్చ సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో సీఎంకు వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్ లీడర్లు చేసే విమర్శలను ఖండించేందుకు మిగతా మంత్రులెవ్వరూ ముందుకు రాలేదు. తమను విమర్శించలేదు కదా? అనేలా ఉండేవారనే ప్రచారం ఉంది. కానీ రేవంత్ తమ శాఖలో జోక్యం చేసుకోకపోవడం, తమ సూచనలు పాటించడం, తమ అవసరాలు గుర్తించి ఆ మేరకు నిర్ణయాలు తీసుకుంటుండటంతో మంత్రుల తీరులో మెల్లమెల్లగా మార్పు వచ్చిందనే చెప్పాలి. ఇప్పుడు సీఎం రేవంత్‌పై ఏ పార్టీ లీడరైన విమర్శలు చేస్తే వెంటనే స్పందిస్తున్నారు. గతంలో ఆయన పేరు ఎత్తితే విరుచుకుపడిన లీడర్లు ఇప్పుడు ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. గతంలో సీఎంకు వ్యతిరేకంగా ఉన్న లీడర్లకు అధిష్టానం పీసీసీ పగ్గాలు ఇచ్చేది. దీంతో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు పని చేస్తూ నిత్యం చికాకులు సృష్టించే వారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం తన తర్వాత పీసీసీ పోస్టును తనకు సన్నిహితుడైన మహేశ్ కుమార్ గౌడ్‌కు ఇవ్వాలని పట్టుపట్టి మరీ ఇప్పించుకున్నట్లు వినిపించింది. ఒకవేళ ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర లీడర్లకు ఆ పదవి ఇస్తే ఎలాంటి ఇబ్బందులు వస్తాయో, జరిగే పరిణామాలను ఢిల్లీ పెద్దలకు వివరించి వారిని ఒప్పించడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. హైకమాండ్ సైతం ఇతర ప్రపోజల్స్‌ను పక్కన పెట్టి మహేశ్ కుమార్‌ను పీసీసీ చీఫ్‌గా ప్రకటించింది. పగ్గాలు చేపట్టిన నాటి నుంచి మహేశ్ కుమార్ సైతం రేవంత్‌కు తెలీకుండా ఏ నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీలో గతంలో మాదిరి సీఎంలను మార్చడానికి అధిష్టానం సిద్ధంగా లేకపోవడం రేవంత్‌కు కలిసి వచ్చే అంశం. రేవంత్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ముక్క అని ఒకప్పుడు వ్యాఖ్యానించిన బీఆర్ఎస్ నేత కేటీఆరే.. ఇప్పుడు ఐదేళ్లు ఉంటే ఉండవచ్చని అంటూండటం గమనార్హం.


## కాంగ్రెస్ కల్చర్‌కు భిన్నంగా..



2023లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత సీఎం పదవిపై తీవ్ర పోటీ ఏర్పడింది. పార్టీలో మొదటి నుంచి ఉండి పని చేసిన తమకే ముఖ్యమంత్రి పోస్టు ఇవ్వాలని సీనియర్ లీడర్లు పట్టుబట్టారు. కానీ, అప్పటికే పీసీసీ అధ్యక్షుడిగా పని చేస్తున్న రేవంత్‌రెడ్డిని సీఎంగా నియమించేందుకు రాహుల్‌గాంధీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సందర్భంలోనే పార్టీలో అసమ్మతి పెరుగుతుందనే ప్రచారం మొదలైంది. సీఎం పదవి దక్కలేదని అక్కసుతో సీనియర్లు ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతారనే చర్చ సాగింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన కొత్తలో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్లు సహాయ నిరాకరణ, అసమ్మతి సెగలతో చుక్కలు చూపిస్తారని, గుక్కతిప్పకోకుండా చేస్తారని రాజకీయ వర్గాల్లో విస్తృత ప్రచారం జరిగింది. ప్రభుత్వ పదవులు ఇవ్వలేదని కొందరు, పనులు చేయలేదని మరికొందరు నాయకుల నుంచి వచ్చే అసంతృప్తి జ్వాలలు చల్లార్చడం రేవంత్ తరం కాదని చర్చించుకున్నారు. కానీ, ఏడాదిలో అందరి అంచనాలకు భిన్నంగా రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో పైచేయి సాధించారు. పవర్‌లోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్లారు. ఎన్నడూ లేని విధంగా ఏడాదిలో పార్టీ, ప్రభుత్వంలో అసమ్మతి తలెత్తకుండా సక్సెస్ అయ్యారు. గ్రూపు కుమ్ములాటలకు పెట్టింది పేరైన కాంగ్రెస్ పార్టీలో ఏడాది కాలంలో అలాంటివి జరక్కుండా రేవంత్ ప్రభుత్వాన్ని నడిపారు. ముఖ్యమంత్రి పదవిని ఆశించిన సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు కూడా ప్రస్తుతానికి రేవంత్‌తో కలిసి నడుస్తున్నారు. సందర్భానుసారంగా రేవంత్ వారి మాటకు విలువిస్తూ అందరితో కలిసి వెళ్తున్నట్లు కనిపిస్తోంది. గతంలో రేవంత్ పై విమర్శలు చేసిన కోమటిరెడ్డి సోదరులు సైతం ఇప్పుడు ఆయనకు అనుకూలంగా మాట్లాడుతుండడమే ఇందుకు నిదర్శనం. ప్రభుత్వ ప్రచార ప్రకటనలలో ఉప ముఖ్యమంత్రి భట్టి ఫోటోకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు.

## పొలిటికల్ మేనేజ్‌మెంట్‌లో రేవంత్ సక్సెస్..













## ప్రజల్లో కనిపించని వ్యతిరేకత..

ప్రజల్లో కూడా ప్రభుత్వానికి అదే రీతిలో సానుకూలత ఉందా? దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయినా ప్రజల్లో వ్యతిరేకత మాత్రం కనిపించడం లేదనే చెప్పాలి. హైదరాబాద్ కు దక్షిణాన ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధికి సంకల్పించడం, స్కిల్ యూనివర్సిటీ, చెరువుల సంరక్షణకు చర్యలు, మూసీ నదీతీర అభివృద్ధి, పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని కొనసాగించడం మొదలైనవి ప్రభుత్వపరంగా చెప్పుకోదగిన అంశాలు. అదే సమయంలో హైడ్రా కూల్చివేతలు, మూసీ వివాదం, లగచర్లలో జిల్లా కలెక్టర్‌పై ప్రజల దాడి, ఫార్మా హబ్ భూ సేకరణ నోటిఫికేషన్ వంటివి ప్రభుత్వానికి చికాకు తెచ్చిపెట్టాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకున్నా కొన్నింటిని అమలు చేశారు. మరికొన్నింటిని అమలు చేసేందుకు ప్రయత్నం చేశారు. పూర్తయ్యాయా? లేదా? అన్నది ఇంకో చర్చ. రైతులకు రూ.రెండు లక్షల వరకూ రుణమాఫీ చాలావరకు చేసినట్లే కనబడుతోంది. ఇంకా కొంతమందికి కాకపోయినా, ప్రభుత్వపరంగా ఈ లక్ష్యాన్ని నెరవేర్చాలన్న సంకల్పం కనబడుతుంది. ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఇచ్చిన ఉచిత బస్ ప్రయాణ హామీని నెరవేర్చారు. వంట గ్యాస్ సిలిండర్లను రూ.500లకే ఇస్తామన్న హామీ అమలుకూ శ్రీకారం చుట్టారు. ఆరోగ్యశ్రీ బీమాను రూ.పది లక్షలకు పెంచారు. విద్యుత్తు వినియోగం నెలకు 200 యూనిట్లు వినియోగించే కుటుంబాలకు ఉచిత కరెంట్ హామీని కూడా అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. వీటన్నింటిలో మహిళల ఉచిత బస్ ప్రయాణమినహా మిగిలినవి ప్రజల్లో పెద్దగా ప్రభావం చూపడం లేదని అనిపిస్తోంది. ప్రభుత్వం అమలు చేసినట్లు చెబుతున్న హామీలకన్నా, అమలు చేయని హామీలే ఎక్కువగా ఉండడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది కరమైన అంశం. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, మరో విపక్షమైన బీజేపీలు పదేపదే ఆ హామీలను గుర్తు చేస్తుంటాయి. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చేసిన వాగ్దానం గురించి! రైతుబంధు పథకం కింద గత ప్రభుత్వం రూ.పది వేలు ఇవ్వడానికి సిద్ధపడితే ఎన్నికల సంఘం ఆంక్షలు పెట్టింది. ఆ సందర్భంలో తాము అధికారంలోకి రాగానే దానికి మరో ఐదువేలు జత చేసి ఇస్తామని రేవంత్ చెప్పారు. అది ఎంతవరకు అమలు అయింది చెప్పలేని పరిస్థితి. వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల చొప్పున ఇస్తామని అన్నారు. వరి ధాన్యానికి బస్తాకు రూ.500ల బోనస్ ఇస్తామని ప్రకటించారు. ఇప్పుడు సన్న రకానికే ఇస్తామని అంటున్నారన్నది విపక్షాల విమర్శ. పేదలకు ఇళ్ల స్థలాల, రూ.ఐదు లక్షల సాయంపై త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని మంత్రులు చెబుతున్నారు. ఇతర అంశాలను చూస్తే.. రేవంత్ కొన్ని కొత్త ఆలోచనలు చేశారు. వాటిలో ఫ్యూచర్ సిటీ ముఖ్యమైంది. హైదరాబాద్ కు దక్షిణాన అంటే శ్రీశైలం రోడ్డులో కొత్త నగరం అభివృద్ధి చేస్తామని చెప్పారు. తద్వారా హైదరాబాద్ ను నలువైపులా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ప్రయత్నాలు ఆరంభించారు .అంతవరకు బాగానే ఉంది. అయితే ఇది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాదిరి కాకుండా వాస్తవ అభివృద్ధి జరగవలసి ఉంది. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు మంచిదే. కాకపోతే కొన్ని పారిశ్రామిక సంస్థల నుంచి విరాళాలు తీసుకోవడం వివాదం అవుతోంది. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వారిచ్చిన విరాళాన్ని వెనక్కి ఇచ్చేస్తున్నట్లు రేవంత్ ప్రకటించారు. హైదరాబాద్‌లో వరదలకు కారణం అవుతున్న చెరువుల కబ్జాలను తొలగించాలని ప్రత్యేకంగా హైడ్రా అనే విభాగాన్ని ఏర్పాటు చేశారు. అది మంచి ఉద్దేశం అయినప్పటికీ, అనాలోచితంగా ఎక్కడబడితే అక్కడ కోట్ల రూపాయల విలువైన భవనాలను కూల్చివేయడం పెను వివాదమైంది. దీనిపై ప్రజల్లో మొదట ఆసక్తి కలిగినా, ఆ తర్వాత జరిగిన కూల్చివేతలతో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. పేదల ఇళ్లు పోవడంతో వారు రోడ్డున పడాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వం కూల్చివేతల వేగం తగ్గించినా, జరగాల్సిన నష్టం జరిగిపోయిందని చెప్పాలి. దీని ప్రభావం రియల్ ఎస్టేట్ మార్కెట్ పై కూడా పడింది. స్థలం లేదా అపార్ట్‌మెంట్ కొనాలంటేనే జనం భయపడుతున్నారని ఈ రంగంలోని వారు చెబుతున్నారు. కేటీఆర్ జన్వాడ ఫార్మ్ హౌస్ కూల్చాలన్న తలంపుతో ఈ పర్వం ప్రారంభం అయిందన్న అభిప్రాయం ఉంది. కానఅ అది చివరికి ప్రభుత్వానికే ఇబ్బందిగా మారింది. మూసీ సుందరీకరణ అంశాన్ని రాజకీయ పక్షాలన్నీ సమర్థించినా, తదుపరి ఇళ్ల కూల్చివేతల సర్వే జరిగే సరికి, తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆశయం మంచిదే అయినా, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోలేకపోవడంతో ప్రభుత్వంపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయి. తన నియోజకవర్గం కొడంగల్ లోని లగచర్ల వద్ద ఫార్మా కంపెనీలకు స్థలం ఇవ్వాలని తలపెట్టగా, అక్కడ స్థానికంగా వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ పై కూడా దాడి చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే నరేంద్ర రెడ్డితోపాటు కొంతమంది ఆందోళనకారులను అరెస్టు చేసినా, అంతిమంగా వారి డిమాండ్ ప్రకారం ప్రభుత్వ భూ సేకరణ నోటిఫికేషన్ ను మార్చేసుకుంది. ఇతర పరిశ్రమల స్థాపనకు ప్రయత్నాలు ఆరంభించింది.

మొత్తానికి..రేవంత్ ఏడాది పాలనలో పరిపాలనలో తనదైన మార్క్ చూపిస్తూ.. అందరి అంచనాలకు మించి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ చక్రం తిప్పారు. కలహాలకు కేరాఫ్‌గా ఉండే కాంగ్రెస్‌లో సీనియర్లుగా ఉన్న సహచర మంత్రులుతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా గ్యాప్ రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవడంలో సఫలమయ్యారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకున్నా.. ప్రజాక్షేత్రంలో సైతం వ్యతిరేకత రాకుండా జాగ్రత్తపడ్డారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ ఏడాది తన పాలనలో ఇంటా గెలిచి.. రచ్చగెలిచాడని చెప్పక తప్పదు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com



TELANGANA RISING
Happy Birthday
Sonia Gandhi Garu
తెలంగాణ ఆకాంక్ష ఫలించిన దివ్యదినం...
రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం...
మన తెలంగాణ తల్లి
DEC 9
శ్రీమతి సోనియాగాంధీ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
కొదుమూరి దయాకర్ రావు
కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి
ట్రస్ట్ మెంబర్ - వైశ్య వికాస వేదిక
కన్వీనర్ - తెలంగాణ రాష్ట్ర వైశ్య సంఘం